# రమల జ్యోతిషము




జ్యోతిషవిశారద - వాస్తు సమ్రాట్

డా॥ ముదుండి విశ్వనాథరాజు

# రమల జ్యోతిషము

( రమల ప్రశ్న విషయక ప్రామాణిక జ్యోతిషశాస్త్రము )


రచన

జ్యోతిష విశారద, వాస్తు సమ్రాట్

**డా. ఎం.విశ్వనాథ రాజు**

**భాషాప్రవీణ**

**ఎం.ఏ. ( తెలుగు,హిందీ,సంస్కృతం,జ్యోతిషం (గోల్డ్‌మెడలిస్ట్ )**



ప్రకాశకులు

శ్రీ సాయి వాస్తు పబ్లికేషన్స్

హైదరాబాదు - 500052

ఫోన్ : 9440945403, 040-24017595

Ramala Jyotisam
Written by Dr. M. Viswanatha Raju
Sri Sai Vastu Publications

**First Edition - 1000 copies**
May : 2016
Price : 60/-

Books available at
**Dr. M. V. Raju**
*H.No. 6-3-120/6, N.P.A. Colony*
*Near Mahesh Vidya Bhavan School*
*Sivarampally, Hyderabad - 500052*
*Ph : 9440945403, 040-24017595*

ఈ గ్రంథ ముద్రణలో సహకరించిన ప్రియమిత్రులు
శ్రీ పి. గోపాలరాజు, శ్రీ ఏ. సత్యనారాయణరాజులకు
కృతజ్ఞతాపూర్వకాభినందనలు – డా. ఎం. వి. రాజు

**D.T. P:** Sri Vagdevi Grafics.Hyderabad, **Ph No :** 9490025154

***All Visalandra Book shops Ph : 0866 - 2430302***
***All Branches of Nava chetana Publishing House***
*ph: 040 - 24602946*
***Sri Gopal Publications**, Hyderabad - 027.Ph : 24658101*
***Telugu Book House**, Hyd - 27, Ph No: 9247446497*
***Gandhi Book House**, Hyderabad, Ph : 9490004261*

## ముందుమాట

జ్యోతిషశాస్త్రములో సిద్ధాంతము,సంహిత, హోర( ఫలితము) అను మూడు ప్రధాన విభాగములున్నవి. వాటిలో ఫలితస్కంధమతి ప్రధానమైనది. ఈ స్కంధములో కూడ జాతకము, సంహిత, ప్రశ్న, తాజికము, ముహూర్తము,రమలమని ఆరు భేదములున్నవి, జాతకము వలన గర్భాధానము నుండి మరణ పర్యంతము కలుగు శుభాశుభములు తెలియును. సంహిత వలన ప్రాకృతిక ఘటనలు, గ్రహసంచారముల ద్వార సకల శుభా శుభ ఫలములు, ప్రశ్నద్వారా శుభాశుభ ఫలము తాజికము ద్వారా ఒక సంవత్సరము వరకు ఫలాదేశము, ముహూర్తము వలన శుభకర్మల ముహూర్తము తెలియును.

రమలశాస్త్రములో వివిధ విధములైన శుభాశుభ ఫలములు ప్రశ్నల ద్వారా ప్రస్తారముల ద్వారా తెలియజేయబడును. ఈ ఆరింటిలో శుభాశుభ ఫలమును తెలియజేయటములో రమలశాస్త్రమధిక ప్రాధాన్యత కలిగినది. పరిశుద్ధుడు నియమబద్ధుడైన రమలజ్ఞుడు పృచ్ఛకుని ప్రశ్నకు సరియైన సమాధానము తెలుపగలడు. ఆ ఫలితమును తెలుపుటలో ఈ గ్రంథమత్యంత ప్రాయోజనకరమైనది. అనేక ప్రశ్నలకు సమాధానము కూడ దీనిలో వ్రాయబడినది.

రమలశబ్దమునకు వ్యుత్పత్తి 'రమణక' శబ్దము వలన కలిగినది. దీని ప్రయోజనము మనోరంజనము కలిగించడము, ఆటవస్తువులు పాచికలు మున్నగునవి మనోరంజనము కలిగించునవి. కాని దీని ఆవిష్కారము భగవానుడైన శంకరుడు రెండు ఉద్దేశ్యములతో చేసెను. ఒకటి భగవతియైన ఉమాదేవికి మానసికానందము కలిగించుటకు, రెండవది దీని ద్వారా ప్రపంచములోని జీవులకు భవిష్యత్తును తెలియజేయుటకు, రమల శాస్త్రమును శకున లేక శకునిశాస్త్రమని తెలిపెదరు. మహాభారతములో కూడ పాచికల ద్వారా అక్షకౌశలము ప్రదర్శించుట కనబడును.

మహర్షి భృగుడు ఈరమలశాస్త్రముద్వారా భవిష్యజ్ఞానమును తెలుసుకొను విద్యను తపస్సుచేసి పొందెను. అతని పుత్రుడు శుక్రాచార్యుడు

తర్వాత అతని వంశజులు ద్వారా ఈశాస్త్రము పశ్చిమ దేశములలో ప్రాచుర్యము పొందినది. ఋతుపర్ణుని ద్వారా ఈవిద్య నలునికి ప్రాప్తించి నది. విదేశీ ఆక్రమణల కారణమున ఈ విద్య క్రమముగా లుప్తమైవర్తమాన సమయములో వివిధ పరివర్తనలతో మరల భారతదేశములో ప్రచురితమై నది. అనేక సంస్కృత పదములు రూపాంతరము పొంది ప్రస్తుత రమల శాస్త్రములో నుపయోగపడుచున్నవి.

ఉదాహరణము లహ్యాన్ శబ్దము, ఋష్యమ్‌శబ్ద అపభ్రంశము ఇదే విధముగా క్షపితదాక్షిణ్య – కబ్జల్దాఖిల్;క్షపితక్షారిత్, కబ్జుల్ఖారిజ్, యమత్వ జమాత్, ప్రహర్ష – ఫరహా, ఉత్కల:– ఉకలా; అంగక్లిష్ట – అంకీశ్; సంరాగ–హుమరా,అవ్యాజ్–బయాజ్;సంశ్రయక్షారిత్–సుస్రత్ఖారిజ్; సంశ్రయత్వ దాక్షిణ్య–నుస్రిత్దాఖిల్, ఆయత:క్షారిత:– అతబేఖారిజ్, నఖీ–నకీ, ఆయత: దాక్షిణ్య – అతబేదాఖిల్. యుక్తతమ: – ఇజ్తమా, తారికా – తరిఖా – రూపములు అపభ్రంశస్థితిని పొందినవి.

రమల జ్యోతిషశాస్త్రములో ప్రధాన విషయములను దీనిలో రచించుట జరిగినది. ఈ విధముగా రమలశాస్త్ర విషయములను రచించిన గ్రంథము ఇంతకు ముందు వెలువడలేదు. దీని వలన సహృదయులైన పాఠకులకు ఏకొంత ప్రయోజనము చేకూరినను నాకృషి ఫలమైనదని భావింతును.


రచనలో ముద్రణలో దోషములున్న సహృదయులైన పాఠకులు తెలియజేసిన మలి ముద్రణలో సరిజేయగలవాడనని తెలియజేయు చున్నాను.

బుధజన విధేయుడు

డా॥ ఎం. విశ్వనాథ రాజు

# విషయసూచిక


| విషయమము | పేజీ నెం |
|---|---|
| 1. సంజ్ఞాప్రకరణము | 6 |
| 2. బలాబల ప్రకరణము | 18 |
| 3. ప్రశ్నోపకరణ ప్రకరణము | 21 |
| 4. ప్రశ్న కథన ప్రకరణము | 23 |
| 5. ముష్టివస్తుజ్ఞాన ప్రకరణము | 34 |
| 6. సంవత్సరఫల ప్రకరణము | 38 |
| 7. రమల ప్రశ్న ప్రకరణము | 42 |
| 8. వృత్తాకార రేఖా ప్రకరణము | 50 |
| 9. రమల షోడశీ ప్రకరణము | 51 |



# రమల జ్యోతిషము

## 1. సంజ్ఞాప్రకరణము

రమలశాస్త్రములో పదహారు విధములనైన శకలములనాధారముగా చేసికొని పృచ్ఛకుడు అడిగిన ప్రశ్నకు శుభాశుభ ఫలములను రమలశాస్త్రజ్ఞుడు తెలియ జేయును. ఈ శాస్త్రములో అనేక విధములైన పద్ధతులున్నవి. వాటిలో ముఖ్యమైన వాటిని వివరించుట జరుగును.

పాచికల నిర్మాణము :

రమలశాస్త్రములో పాచికలకు అధిక ప్రాధాన్యత కలదు. అవి అష్టధాతువు లతో నిర్మించు విధానమున్నది. అష్టధాతువులు బంగారము, వెండి, లోహము, ఇత్తడి, కంచు, సీసము, రాగి; చతుష్కోణము కలిగిన ఎనిమిది పాచికలను తయారు చేయవలెను. ప్రతిపాచికకు పైభాగమున రెండు సున్నలు (:) దానికి క్రింద భాగమున నాలుగు సున్నలను (::) వాటిపార్శ్వభాగములలో మూడేసి ( 0 0 / 0 ) ( 0 / 0 0 )సున్నలను నిర్మించవలెను. అటువంటి నాలుగు పాచికల మధ్యభాగములో రంధ్రములను ఏర్పాటుచేసి నాలుగేసి పాచికలకు ఒక్కొక్క కీలులో తేలికగా తిరుగునట్లుగా అమర్చవలెను. ఆ విధముగా తయారు చేసిన రెండు ప్రధాతమైన పాచికలు తయారగును.

పాచికలను రవి మీనరాశిలో నున్నపుడు పగలు రేయి సమానముగా నున్న దినములో నిర్మించవలెను. తర్వాత మేషరాశిలో రవి ఉన్నప్పుడు శుభదినములో పట్టికపై లేక సమానమైన భూమిపై ప్రశ్నకు సమాధానము తెల్పుటకు పాచికలను చేయవలెను.

చెడు దినములలో, ఆకాశము మేఘాలతో నిండినపుడు, మధ్యాహ్నములో, రాత్రిలో మొదటిసారి పాచికలనుపయోగించరాదు.

పాచికలు వేయుటకు మంత్రము :

**"ఓం నమోభగవతే దేవి కూష్మాణ్డిని సర్వకార్యప్రసాదిని సర్వనిమిత్త ప్రకాశిని ఏహ్యేహి త్వర త్వర వరం దేహి లిహిలిహి మాతఙ్గిని సత్యం బ్రూహి బ్రూహి**

**స్వాహా !"** ఈ మంత్రమునుచ్చరించి పాచికలను వేయవలెను.

మంత్రోచ్చారణ చేసి ముందు తెలుపు విధముగా ప్రస్తారమును నిర్మించి రమలాచార్యుడు ప్రశ్నకు సమాధానము తెలుపవలెను.

**ప్రస్తారము నిర్మించు విధానము :**

ఒక సున్నకు సున్న (0)యగును.

రెండు సున్నలకు అడ్డరేఖ (–) యగును.

రెండు రేఖలకు అడ్డరేఖ (–) యగును.

రేఖ సున్నలకు, సున్నరేఖలకు – సున్న (0) యగును.


ఈ విధము పైన క్రిందనున్న రేఖ బిందువుల యోగముతో ప్రస్తారము నిర్మించవలెను.

పాచికలను పట్టికపై వేయునపుడు ఎనిమిదివిధములైన బిందు రూపములు కనపడును. వాటి ఆధారముగా చేసికొని మొదటి నాలుగు శకలమును నిర్మించ వలెను. వాటి నాధారముగా చేసుకొని ఐదు ఆరు ఏడు ఎనిమిది శకలములను నిర్మించవలెను.

తర్వాత ఒకటవ రెండవ శకలములతో తొమ్మిదవ; మూడవ నాల్గవ శకలములతో పదవ; ఐదవ ఆరవ శకలములతో పదకొండవ; ఏడవ ఎనిమదవ శకలములతో పన్నెండవ శకలములను నిర్మించవలెను. తొమ్మిదవ పదవ శకలములతో పదమూడవ, పదకొండవ పన్నెండవ శకలములతో పద్నాలుగవ శకలమును; పదమూడవ పద్నాలుగవ శకలముతో పదిహేనవ శకలమును, ఒకటవ పదిహేనవ శకలముతో పదహారవ శకలమును నిర్మించవలెను. ఈ విధముగా పదహారు శకలముల ప్రస్తార నిర్మాణము జరుగును.

**ఉదాహరణము –**

పాచికలు వేసినపుడు ఈ క్రింది విధముగా పాచికలు పడిన ప్రస్తారము చేయు విధానము తెలుపబడును.



పై విధముగా పాచికలు పడిన ముందు తెలిపిన విధముగా బిందు రేఖలు

నిర్మించుటకు ఈ విధముగా చేయవలెను.

| | | | | | |
|---|---|---|---|---|---|
| 0 | 0 0 | 0 0 | 0 | – | 1 |
| 0 | 0 0 | 0 | 0 | – | 2 |
| 0 | 0 | 0 0 | 0 | – | 3 |
| 0 0 | 0 | 0 | 0 | – | 4 |

**బిందురేఖలు నిర్మించు విధము**

| 4 | 3 | 2 | 1 | | |
|---|---|---|---|---|---|
| 0 | – | – | 0 | – | 1 పంక్తి |
| 0 | – | 0 | 0 | – | 2 పంక్తి |
| 0 | 0 | – | 0 | – | 3 పంక్తి |
| – | 0 | 0 | 0 | – | 4 పంకి |

పై విధముగా నాలుగు పంక్తులను ప్రస్తారము చేసిన నాలుగు శకములు తయారైనవి. వీటి సహాయముతో నిమ్మ లిఖిత పంచమాది శకములు నిర్మించవలెను.

| 8 | 7 | 6 | 5 |
|---|---|---|---|
| 0 | 0 | 0 | 0 |
| 0 | – | 0 | – |
| 0 | 0 | – | – |
| – | 0 | 0 | 0 |

ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్ధ, పంచమ, షష్ఠమ, సప్తమ, అష్టమ, శకలములను గుణించిన నిమ్నలిఖిత నవమాది శకలములు తయారగును.

| 12 | 11 | 10 | 9 |
|---|---|---|---|
| – | – | 0 | 0 |
| 0 | 0 | 0 | – |
| – | – | – | 0 |
| 0 | – | 0 | – |

ఇప్పుడు నవమ దశ, ఏకాదశ, ద్వాదశ శకములను గుణించిన క్రింది శకలములు తయారగును.

| 14 | 13 |
|---|---|
| – | – |
| – | 0 |
| – | 0 |
| 0 | 0 |

పదమూడవ పద్నాలుగవ శకలములను గుణించిన పదిహేనవ శకలము తయారగును.

15
–
0
0
–

ఒకటవ పదహేనవ శకలములను గుణించిన పదహారవ శకలము తయారగును.

16
0
–
–
0

అన్ని శకలములను ఒకచోట నుంచిన

| 8 | 7 | 6 | 5 | 4 | 3 | 2 | 1 |
|---|---|---|---|---|---|---|---|
| 0 | 0 | 0 | 0 | 0 | – | – | 0 |
| 0 | – | 0 | – | 0 | – | 0 | 0 |
| 0 | 0 | – | – | 0 | 0 | – | 0 |
| – | 0 | 0 | 0 | – | 0 | 0 | 0 |

| 12 | 11 | 10 | 9 |
|---|---|---|---|
| – | – | 0 | 0 |
| 0 | 0 | 0 | – |
| – | – | – | 0 |
| 0 | – | 0 | – |

| 14 | 13 |
|---|---|
| – | – |
| – | 0 |
| – | 0 |
| 0 | 0 |

| 16 | 15 |
|---|---|
| 0 | – |
| – | 0 |
| – | 0 |
| 0 | – |

| శకలముల నామము | స్వరూపము | |
|---|---|---|
| 1. లాహ్యాన్ | OIII | |
| 2. కబ్జుద్దాఖిల్ | IOIO | |
| 3. కబ్జుల్ఖారిజ్ | OIOI | |
| 4. జమాత్ | IIII | |
| 5. పరహా | OOIO | |
| 6. ఉఖలా | OIIO | |
| 7. అంకీశ్ | IIIO | |
| 8. హుమరా | IOII | |
| 9. బయాజ్ | IIOI | |
| 10. నుస్రుత్ఖారిజ్ | OOII | |
| 11. నుస్రుద్దాఖిల్ | IIOO | |
| 12. అతబేఖారిజ్ | OOOI | |
| 13. నకీ | OIOO | |
| 14. అతబేదాఖిల్ | IOOO | |
| 15. ఇంజతమా | IOOI | |
| 16. తరిఖా | OOOO | |

పదహారు శకలముల స్వరూపములు పరిచయము చేయబడినవి. వీటిని బాగుగా గుర్తించుకొనవలెను.

ఈ పదహారు శకలములు నాలుగు సంజ్ఞలుగా తెలుపబడినవి.

పదహారు శకలముల స్వరూపములు పరిచయము చేయబడినవి. వీటిని బాగుగా గుర్తించుకొనవలెను.

ఈ పదహారు శకలములు నాలుగు సంజ్ఞలుగా తెలుపబడినవి.

| తారిఖ్ ఆది సంజ్ఞా బోధక చక్రము | | | | |
|---|---|---|---|---|
| **సంజ్ఞ** | **శకలముల ఆకృతి నామము** | | | |
| ఖారిజ్ | OIII లాహ్యాన్ | IIIO అంకీశ్ | OOOI అతబే ఖారిజ్ | OIOI ఖబ్జుల్ ఖారిజ్ |
| దాఖిల్ | IIIO అంకీశ్ | IIOO నస్రుద్ధాఖిల్ | IOOO అతబే దాఖిలో | IOIO ఖబ్జు ద్ధాఖీల్ |
| సాబిత్ | IIII జమాత్ | IOII హుమరా | IIOI బజాజ్ | IOOI ఇంజతమా |
| మున్కిలీబ్ | OIIO ఉకలా | OOIO పరహా | OIOO నకీ | OOOO తరిఖా |

## శకల సంజ్ఞల స్ఫుటార్థ చక్రము

| శకలముల సంఖ్య | నామము | ఆకృతి | ఖారిజ ఆదిసంజ- | చరాది సంజ్ఞ | పురుష స్త్రీ సంజ్ఞ | కాల బలము | శుభా శుభము | దిశ | తత్త్వాలు | రాశి | స్వామి | చర స్థిర సంజ్ఞ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | లహ్యాన్ | 0111 | ఖారిజ్ | ద్విస్వ | పురుష | దిన | శుభము | పూర్వ | అగ్ని | ధనుస్సు | గురువు | చర |
| 2 | కబ్జుద్దాఖిల్ | 0101 | దాఖిల్ | ద్విస్వ | స్త్రీ | రాత్రి | శుభము | ద-ణ | పృధ్వి | సింహ | రవి | స్థిర |
| 3. | కబ్జుల్‌ఖాలిజ్ | 1010 | ఖారిజ్ | ద్విస్వ | పురుష | దిన | అశుభ | పూర్వ | అగ్ని | కుంభ | శని | చర |
| 4. | జమాత్ | 1111 | విత్ | స్థిర | నపుంసక | సంధ్య | మధ్యమ | ద-ణ | పృధ్వి | మిథున | బుధ | స్థిర |
| 5 | ఫరహా | 0010 | ముంకిలీవ్ | చర | పురుష | సంధ్య | శుభ | పశ్చిమ | వాయు | తుల | శుక్ర | చర |
| 6 | ఉకలా | 0110 | ముంకిలీవ్ | చర | నపుంసక | సంధ్య | అశుభ | దక్షిణ | పృధ్వి | మకర | శని | చర |
| 7 | అంకీశ్ | 0011 | సాఖిల్ | ద్విస్వ | స్త్రీ | రాత్రి | అశుభ | దక్షిణ | పృధ్వి | కుంభ | శని | స్థిర |
| 8. | హుమరా | 1011 | సావిత | స్థిర | పురుష | సంధ్య | అశుభ | పశ్చిమ | వాయు | మేష | కుజ | స్థిర |

## శకల సంజ్ఞ స్ఫూటార్థ చక్రము

| శకలము సంఖ్య | నామము | ఆకృతి | ఖారిజ ఆదిసంజ్ఞ | చరాది సంజ్ఞ | పురుష స్త్రీ సంజ్ఞ | కాల బలము | శుభా శుభము | దిశ | తత్త్వాలు | రాశి | స్వామి | చర స్థిర సంజ్ఞ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| **9** | బయాజ్ | 1101 | సావిత | స్థిర | స్త్రీ | సంధ్య | శుభము | ఉత్తర | జల | కర్కాటక | చంద్ర | స్థిర |
| **10** | సుస్రిత్‌ఖారిజ్ | 0011 | ఖారిజ్ | ద్విస్వ | పురుష | దిన | శుభము | పూర్వ | అగ్ని | సింహ | రవి | చర |
| 11. | నుస్రుద్దాఖిల్ | 1100 | దాఖిల్ | ద్విస్వ | స్త్రీ | రాత్రి | శుభము | ఉత్తర | జల | మీన | గురు | స్థిర |
| 12 | అతవేఖారిజ్ | 0001 | ఖారిజ్ | ద్విస్వ | పురుష | దిన | అశుభము | పూర్వ | అగ్ని | మకర | శని | చర |
| 13 | నకీ | 0100 | ముంకిలీన్ | చర | నపుంసక | సంధ్య | అశుభ | ఉత్తర | జల | వృశ్చిక | కుజ | చర |
| 14 | అతవేదాఖిల్ | 1000 | దాఖిల్ | ద్విస్వ | స్త్రీ | రాత్రి | శుభము | పశ్చిమ | వాయు | వృషభ | శుక్ర | స్థిర |
| 15 | ఇంజతమా | 1001 | సావిత్ | స్థిర | నపుంసక | సంధ్య | మధ్యమ | పశ్చిమ | వాయు | కన్య | బుధ | స్థిర |
| 16 | తరిఖా | 0000 | ముంకిలీన్ | చర | నపుంసక | సంధ్య | శుభ | ఉత్తర | జల | కర్కాటక | చంద్ర | చర |

పదహారు శకలముల గుణ వర్గములు వివరించబడుతున్నవి.

**1. లాహ్యానశకలము** : బ్రాహ్మణవర్గము, గౌరవర్గము, ధర్మాశక్తి కలవాడు. పండితుడు, మధుర వచనములు పలుకువాడు, భోజనప్రియుడు, చిన్నమెడ కలవాడు,శ్యామనేత్రములుకలవాడు,దేవగృహము,తప:స్థానము,గురువు, లగ్నములో నుండువాడు,మాణిక్యము,సువర్ణము,శ్రేష్ఠమైన సుగంధము కలవాడు, సుందరుడు.

**2.కబ్జుద్దాఖిల్** : ఉత్తమక్షేత్రము, గోధుమ వర్ణము, మధుర వచనములు పలుకువాడు,నల్లనినేత్రములు కలవాడు,శిల్పజ్ఞుడు,మధ్యమశరీరుడు, విక్రముడు, కుశలుడు, మార్గము, దేవాలయము, దుకాణములలో నుండువాడు, బంగారము,సుందరవస్త్రములను కోరువాడు,మధురమైనభోజనము చేయువాడు.

**3.కబ్జుల్ఖారిజ్** :అభద్రుడు,మ్లేచ్ఛుడు,అన్యాయముచేయువాడు, వ్రణములతో కూడిన ముఖము కలవాడు,పిల్లినేత్రములవాడు, గట్టిగా శబ్దము చేయువాడు, కృష్ణపీత వర్ణమువాడు,పెద్దదంతములు కలవాడు,చాడీలు చెప్పు వాడు, కారమును తినువాడు,చెడు ప్రదేశములలోనుండువాడు, లోహమును రాళ్ళను కోరువాడు.

**4. జమాత్** :గోధుమ వర్ణమువాడు,చిత్రలేఖనము తెలిసినవాడు, గుణవంతుడు, బంగారపు పనిచేయువాడు, ఖర్చుచేయువాడు,హింసించువాడు, వైద్యుడు,నల్లని నేత్రములవాడు,అతిసుందరుడు,పొడుగుముఖమువాడు, భోజన ప్రియుడు,ఇతరులకు మంచిచేయువాడు,పాఠశాలలో నుండువాడు, ఆకుపచ్చ రంగును ఇష్టపడువాడు.

**5.పరహా**:పొడవైనశరీరము,గౌరవర్ణముకలవాడు,లేఖకుడు,హాస్య ప్రియుడు, భిన్నమైన కనుబొమ్మలు కలవాడు,శ్యానేత్రుడు,పలుచని పెదవులు కలవాడు, ముత్యములన్నస్థానములనుండువాడు,మధురపదార్థములను భుజించువాడు.

**6. ఉకలా**: నల్లని పొడవైన ముఖమువాడు,మలినుడు, నీచజాతి, శ్యామ వర్ణము,చిన్న నేత్రములవాడు,దు;ఖి, కూరగాయలమ్మువాడు, జైలు,పక్షుల స్థానము, అంధకార స్థలము, జలమున్న స్థలములో నుండువాడు, చాడీలు చెప్పువాడు, పాషాణములు, నల్లనిరాళ్ళ నుంచువాడు.

**7. అంకీశ్** : కృష్ణవర్ణపు పొలమును చేయువాడు, నల్లని నేత్రములు కలవాడు,కురూపుడు,గృహకార్యములలో నిపుణుడు, మలిన ముఖము కలవాడు, గ్రామీణజనులతో నుండువాడు,పొడవైన శరీరముకలవాడు, దాసవృత్తి

చేయువాడు,బలమైనగోళ్లు కలవాడు,పులుపు భోజనము చేయువాడు, బద్ధకస్తుడు, అబద్ధములాడువాడు, చిన్న నేరతములవాడు, పెద్దశబ్దము చేయువాడు, లోహము నల్లని రాళ్ళపై ఆసక్తి కలవాడు.

**8. హుమరా** : క్షత్రియుడు, శూరుడు, శస్త్రవైద్యుడు,దొంగ, హింసకుడు, చెడుపనులు చేయువాడు, మంగలి, లోహపు పని చేయువాడు, పచ్చని కన్నులు కలవాడు, దెబ్బతగిలిన తల కలవాడు, మధ్యమ శరీరుడు, చేదు రుచిని కోరువాడు, పర్వతముపై నివసించువాడు,

**9. బయాజ్** : గౌర (పసుపు ఎరుపు కలసిన రంగు) బ్రాహ్మణుడు, తిరుగువాడు, సిద్ధుడు, శ్రేష్ఠుడు, దేవతాపూజకుడు, మధ్యమ శరీరుడు, గుండ్రని ముఖమువాడు, నల్లని నేత్రములవాడు, ప్రియముగా మాట్లాడువాడు, సుగంధ ద్రవ్యములను కోరువాడు, ముత్యములను కొనువాడు, జలము వృక్షములున్న స్థలములో నుండువాడు,మంచి వస్త్రములను ధరించువాడు, సుందరుడు, పాలతో కూడిన భోజనము చేయువాడు,మారేడు తో పాటు సన్నెకల్లునుంచుకొనువాడు.

**10.నస్రుత్ఖారిజ్** : క్షత్రియులలో శ్రేష్ఠుడు, రాజకార్యములు నిర్వర్తించు వాడు, ధర్మాత్ముడు, పొడవైన శరీరము కలవాడు, గౌరవర్ణము పెద్ద నేత్రములు కలవాడు,జల సమీపమున నివసించువాడు,సుందరుడు,బంగార మును దొంగి లించువాడు, బంగారము రత్నముల నమ్మువాడు,ఉత్తమ వస్త్రములు కలవాడు, ఉత్తమ భోజనము చేయువాడు.

**11. నస్రుద్దాఖిల్** : గౌరవర్ణము, బ్రాహ్మణుడు,గుండ్రని ముఖమువాడు, తపస్వి, నవ్వులవాడు, చిన్న శరీరము కలవాడు, పెద్ద కన్నులు కలవాడు, బంగారము వెండి మున్నగు ధాతువులను కోరువాడు, సముద్రపు నురుగవలె తెల్లనికాంతి కలవాడు,సుందర వస్త్రధారణ కలవాడు,అధ్యయనము, అధ్యాపనము చేయువాడు, సుగంధయుతమైన భోజనము చేయువాడు.

**12. అతవేఖారిజ్**: మ్లేచ్ఛుడు, పొడుగువాడు, దెబ్బల గుర్తులు కలవాడు, బలహీనుడు, నలుపు పసుపు వర్ణము కలవాడు,కపిలవర్ణపు నేత్రములు కలవాడు, ఎత్తైన భూమి,వనము,పర్వతము,నుయ్యి,కోటలో నివసించువాడు,ఉన్ని వస్త్రము లవాడు, చెడువాసన కలవాడు.

**13. నకీ**: క్షత్రియుడు, గౌరవర్ణము దుర్బలత్వము, పచ్చని నేత్రములవాడు, భటుడు,లావైన మెడకలవాడు,యోధులలో ముఖ్యుడు,బాలకులను సేవించు

వాడు, స్వతంత్రుడు,ఎరుపురంగు వెంట్రుకలవాడు,శస్త్రములను ధరించువాడు, మాంసమును తినువాడు, వస్త్రములతో కూడియున్నవాడు, చతురుడు, జలసమీపములో చీకటిలో నివసించువాడు.

**14. అతవేదాఖిల్ :** ఠొడుగుగలవాడు, గోధుమరంగు కలవాడు, దుర్బలుడు, సుందరముఖమువాడు, తీరైనకనుబొమలు కలవాడు, పెద్దతొడలు నల్లని నేత్రములవాడు, మచ్చలతో కూడినవాడు, వస్తుప్రేమికుడు, స్థలములో వృక్ష మూలములో నివసించువాడు, జలసమానమైన కాంతి కలవాడు, అధికవృక్ష సంపద కలవాడు.

**15. తరిఖా :** వైశ్యుడు, గౌరవర్ణము, పొడవైన శరీరము కలవాడు, బలహీనుడు,పెద్దక్రిన్నులవాడు,దారిలో తిరుగువాడు,జలమున్న పర్వత స్థానములో నుండువాడు, రాజుకు కబురులందించువాడు, అధికమైన వస్తువులనుంచువాడు, మధుర పదార్థము లందాసక్తి కలవాడు.

**కేంద్ర పణఫరాది సంజ్ఞలు :**

1, 4, 7, 10 – ఇవి అవతాద మరియు కేంద్ర సంజ్ఞలు
2, 5, 8, 11 – ఇవి మాయల్ మరియు పణఫర సంజ్ఞలు
3, 6, 9, 12 – ఇవి జాయల్ మరియు ఆపోక్లీమ సంజ్ఞలు
13,14,15,16 – ఇవి వతుదలయుత అవతాద సంజ్ఞలు.

**శకలముల తత్వములు :**

| తత్వములు | శకలములు | | | |
|---|---|---|---|---|
| అగ్ని | లహ్యాన్ | ఫరహా | వయాజ్ | నకీ |
| వాయు | కబ్జుద్దాఖిల్ | ఉకలా | నుస్రుత్కారిజ్ | అతవేదాఖిల్ |
| జల | కబ్జుల్‌ఖారిజ్ | అంకీజ్ | నుస్రుద్దాఖిల్ | ఇజ్జతమా |
| భూమి | జమాత్ | హుమరా | అతవేఖారిజ్ | తరిఖా |

**స్థానముల శుభాశుభత్వము :**

1, 11, 7, 5, 9, 2, 10 – ఇవి శుభస్థానములు
3, 4, 6, 8, 12 – ఇవి అశుభ స్థానములు.

**శకలముల సాక్షీగృహములు :**

| గృహాంకము | సాక్షీగృహములు | | |
|---|---|---|---|
| 1 | 13 | 15 | 8 |
| 2 | 14 | 15 | 17 |
| 3 | 6 | 15 | 5 |
| 4 | 16 | 15 | X |
| 5 | 9 | 15 | X |
| 6 | 10 | 15 | X |
| 7 | 11 | 15 | X |
| 8 | 12 | 15 | X |
| 9 | - | 15 | X |
| 10 | 6 | 15 | X |
| 11 | 7 | 15 | X |
| 12 | 8 | 15 | X |
| 13 | 1 | 15 | X |
| 14 | 2 | 15 | X |
| 15 | 9 | 15 | X |
| 16 | 4 | 15 | X |

**మొదటి ప్రకరణము సమాప్తము**

## 2. బలాబల ప్రకరణము

శకలములు బలమైనవైనపుడు మాత్రమే శుభాశుభ ఫలమునీయగలవు. అందువలన వాటి బలాబలముల విచారము చేయవలెను.

**తత్వముల మిత్రాదులు :**

| **తత్వములు/ మిత్రాదులు** | అగ్ని | వాయువు | జల | భూమి |
|---|---|---|---|---|
| మిత్ర | వాయువు | అగ్ని | భూమి | జలము |
| శత్రు | జల | భూమి | అగ్ని | వాయువు |
| సమ | భూమి | జలము | వాయు | అగ్ని |

అగ్నితత్వము కలిగిన శకలము అగ్నితత్వపు గృహములో పడిన పూర్ణబలము, శత్రుగృహములో పడిన హీనబలము, సమతత్వగృహములో పడిన మధ్యమ బలము కలదగును.

**పంక్తి భేదముతో బలనిర్ణయము :**

1. శకున పంక్తి
2. అవదహ పంక్తి
3. విజదహ పంక్తి
4. అవజద పంక్తి
5. మిజాజ్ పంక్తి
6. హరఫా పంక్తి
7. అస్సహ పంక్తి

**1. శకున పంక్తి :** శకున పంక్తి నిర్మాణమునకు కారణములేదు. స్వభావ సిద్ధముగా తనగృహములోనే ఉండునని తెలిసికొనవలెను.

**2. అవదహ పంక్తి క్రమము :** ప్రతి శకలములో అగ్ని ఆది నాలుగు తత్వములుండును. బిందురూపము ప్రకటితమగును. రేఖారూపము గుప్తమగును.

దీనిలో ప్రతి శకలములోనున్న బిందు రూపములకు సంఖ్యల క్రమము తెలుపబడినది.

అవదహ పంక్తిలో 'అ'కు – 1, 'వ'కు – 2, 'ద'కు – 4, 'హ'కు – 8 సంఖ్యగా భావించవలెను.

శకలములో బిందురూపములకు క్రమముగా 3 అవహద పంక్తి సంఖ్యలను

లిఖించవలెను.

ఉదాహరణకు లహ్యాన్ శకలములో ( ) అగ్నితత్వము మాత్రమే ప్రకటితమైనది. అవదహ పంక్తిలో 1సంఖ్య తెలుపబడినది.

తరిఖా శకలము ( ) నాలుగు తత్వములు ప్రకటితమైనవి. అ+వ+ద+హ – 1+2+4+8=15 వచ్చినది. అనగా తరిఖా శకలమునకు అవదహ పంక్తిలో 15వ స్థానమైనదని భావించవలెను.

జమాత్ శకలములో( ) అన్ని తత్వములు గుప్తమైనవి. కావున జమాత్ శకలము అవదహంక్తిలో శూన్య (0) మగును.

ఆసంఖ్యల వలన దొంగల స్వరూపము, వారి సంతాన సంఖ్యలను తెలిసికొనవలెను.

**3. విజదహపంక్తి క్రమము :**

విజదహపంక్తి క్రమములో అన్ని శకలములకు వకారమునకు – 2. జకారమునకు 7, దకారమునకు 4, హకారమునకు 8 సంఖ్య యగును.

ఉదాహరణకు ఫరహా శకలము ( )లో అగ్నివాయువు భూమి ప్రకటితములైనవి. అందువలన 2+7+8=17 వచ్చును. దీనిలో పదహారు తీసివేసిన1 వచ్చినది. ఈ విధముగా శకలములను స్థాపించవలెను. దీని వలన పనిచేయునపుడు జరుగు సమయమును తెలియజేయవచ్చును.

**4. అవజదపంక్తి క్రమము :**

దీనిలో అ కు 1, వకారమునకు 2, జకారమునకు 3, దకారమునకు 4 సంఖ్య యగును.

ఉదాహరణకు లహ్యాన్ శకలము( )లో కేవము అగ్నితత్వము ప్రకటితమైనది. ఒక సంఖ్య వచ్చినది. అందువలన ఈ పంక్తిలో లహ్యాన్ శకలమునకు ప్రథమస్థానము వచ్చినది. వస్తువుల నామము, సంఖ్యలను తెలిసికొనుట దీని ప్రయోజనము.

**5. మిజాజ్ పంక్తి క్రమము :**

దీనిలో పైభాగము క్రిందిభాగములలో గ్రహములను క్రమముగా తెలుపవలెను.

పైభాగ క్రమములో భూమి చంద్రుడు బుధుడు శుక్రుడు రవి కుజుడు బృహస్పతి శని.

క్రిందిభాగములో క్రమముగా రవి శుక్రుడు చంద్రుడు శని గురువు కుజుడు రాహువు కేతువు.

సూర్యాది గ్రహములకు రెండు శకలములున్నవి.

| గ్రహములు | – | శకలములు |
|---|---|---|
| రవి | – | కబ్జుద్దాఖిల్, నుస్రుత్కారిజ్ |
| చంద్ర | – | వయాజ్, తరిఖా |
| కుజ | – | హుమరా, నకీ |
| బుధ | – | జమాత్, ఇజ్జతమా |
| గురు | – | లహ్యాన్, నుస్రుద్దాఖిల్ |
| శుక్ర | – | ఫరహా, అతవే దాఖిల్ |
| శని | – | అంకీజ్,ఉకలా |

కార్యసిద్ధిని, కార్యములను తెలిసికొనుటకు ఇది ఉపయోగపడును.

**6. హరపాపంక్తి క్రమము :**

దీనిలో అగ్నితత్వము ప్రధానమైనది. దీనిలో మొదటిదైన లహ్యాన్ శకలము స్థాపించబడినది. ఇదే విధముగా మిగిలిన శకలములను వాటి గుణమునను సరించి ఇతరగృహములలో స్థాపించవలెను.వీటి వివరణములు ముందు పట్టికలో తెలియజేయబడును.

**7. అస్సహాపంక్తి :** దీనిలో కూడ లహ్యాన్ అతవేదాకిల్ మొదలుకొని పదహారు శకలములను యవనులు తెలియజేసిరి.

**సప్తపంక్తుల శకలముల స్ఫుటార్థ చక్రము**

| క్రమ సంఖ్య | శకున పంక్తి | అపదహ పంక్తి | విజదహ పంక్తి | అవజద పంక్తి | మిజాజ్ పంక్తి | హరఫా పంక్తి | అస్సద్ పంక్తి |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 0111 | 0111 | 0010 | 0111 | 1010 | 0111 | 0111 |
| 2 | 1010 | 1011 | 0111 | 1011 | 1000 | 1110 | 1000 |
| 3 | 0101 | 0011 | 1000 | 1101 | 1111 | 1011 | 0001 |
| 4 | 1111 | 1101 | 1101 | 1110 | 1101 | 1101 | 1111 |
| 5 | 0010 | 0101 | 0000 | 0110 | 0110 | 1100 | 0010 |
| 6 | 0110 | 1001 | 0101 | 1010 | 0111 | 0011 | 1011 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 7 | 0111 | 1000 | 1101 | 0100 | 1101 | 0001 | 0010 |
| 8 | 1101 | 0111 | 0111 | 0010 | 1010 | 1000 | 0110 |
| 9 | 1011 | 0110 | 1100 | 0001 | 1100 | 0100 | 1100 |
| 10 | 1100 | 01101 | 0110 | 0000 | 0010 | 0010 | 0011 |
| 11 | 0011 | 0100 | 1001 | 1100 | 1001 | 0101 | 0101 |
| 12 | 1000 | 0011 | 0011 | 1010 | 0000 | 1010 | 1010 |
| 13 | 1010 | 0010 | 1000 | 1001 | 0111 | 1111 | 1011 |
| 14 | 0001 | 0001 | 0010 | 1000 | 0011 | 0110 | 0111 |
| 15 | 1001 | 0000 | 1010 | 0011 | 0010 | 1001 | 1001 |
| 16 | 0000 | 1111 | 1111 | 1111 | 1000 | 0000 | 0000 |

ప్రతి శకలము తానున్న స్థానమునుండి ఏడవస్థానమును చూచును. దృష్టి విచారము మొదటి శకలమునుండి పన్నెండవ శకలము వరకు చేయబడును. శుభశకలమును లేక తన మిత్రశకలమును చూచిన అది బలమైనదగును. పాపశకలము లేక శత్రు శకలమును చూచిన అది నిర్బలమగును. ప్రశ్న గృహములో బలమైన శకలమున్న కార్యము సిద్ధించును. నిర్భల శకలములున్న కార్యము నాశనమగును. ఈ విధముగా బలాబల విచారము చేయవలెను.

## 3. ప్రశ్నోపకరణ ప్రకరణము

వస్తు నిర్మాణమునకు సామగ్రి అవసరమగునట్లు రమలశాస్త్రములో ఫలితమును తెలియజేయుటకు ఆరు రకములైన ఉపకరణములను తెలియజేసిరి.

అవి 1. మరాతిబ్ 2. ఇమతిజాజక్ 3. సీరక్ 4. తకరార్ 5. ఇంకిలాబ్ 6. బలాబలము

పై ఉపకరణములను తెలిసికొని రమలజ్ఞుడు పృచ్ఛకుని ప్రశ్నకు సరైన విధముగా సమాధానము తెలియజేయును.

**ఇంకిలాబ్ ప్రయోజనము :**

పాచికల సహాయముతో ప్రస్తారమును నిర్మించిన తర్వాత ఒకటవ ఐదవ

రెండవ ఆరవ మూడవ ఏడవ నాల్గవ ఎనిమిదవ శకలములనుగుణించి నాలుగు శకలములను నిర్మించవలెను. తర్వాత వీటి సహాయముతో ప్రస్తారము తయారు చేయవలెను. వీటిద్వార ప్రశ్నలకు సమాధానము తెలుపవలెను.

మరితాబ్ ఉపకరణములో ఐదు భేదములున్నవి.

1. రువాఈ – నాలుగు బిందువుల శకలము
2. ఖుమాసీ – ఐదు బిందువుల శకలము
3. సుదాసీ – ఆరు బిందువుల శకలము
4. సువాఈ – ఏడు బిందువుల శకలము
5. సమానీ – ఎనిమిది బిందువుల శకలము

ఒకరేఖలో రెండు బిందువులుండునని యవనాచార్యులు తెలిపిరి. వారి మతముననుసరించి

ఐదు బిందువుల శకలము – 0001 0010 0100 1000

ఆరు బిందువుల శకలము – 0011 1100 1001 0110

ఏడు బిందువుల శకలము – 0111 1110 1011

ఎనిమిది బిందువుల శకలము – 1111

**శకల శత్రుత్వము :**

ఒకటవ ఐదవ గృహములకు రెండు నాల్గవ గృహములతో శత్రుత్వము శకున పంక్తి క్రమములో శత్రుగృహములో నున్న శకలములు విఘ్నమును కలిగించును.

**ఇమతిజాజ్ ఉపకరణము :**

రెండు శకలములు గుణించిన అది ఇమతిజాజ్ శకలమగును. రెండు అశుభ శకలముల కలయికతో కార్యసిద్ధి జరగదు.

శుభ శకలముల కలయికతో కార్యసిద్ధి సిద్ధించును.

తసీర్ ఉపకరణము : అన్నింటికన్న ప్రధానమైనది.

మొదటి గృహము ప్రశ్నకర్తదగును. దీనినాధారముగా చేసుకొని మిగిలిన గృహములను కల్పనచేయవలెను. ఈవిధముగా అనేక గృహములు తయారగును.

**ఉదాహరణము :–** ఎవరైన వచ్చి నాపుత్రుని మరిదికి ధనము కలుగునా లేదా? అని ప్రశ్నించిన రమలజ్ఞుడు పాచికలు వేసి ప్రస్తారమును నిర్మించవలెను. వాటిలో మొదటి గృహము ప్రశ్నకర్తదగును, ఐదవ గృహము పుత్రునిదగును. ఏడవ గృహము కోడలిదగును. దానికి మూడవగృహము ఆమె సోదరుని (పుత్రుని బావమరిది) దగును. పుత్రుని బావమరిది గృహము నుండి రెండవ

గృహము ధనగృహమగును. ఇది ప్రశ్నకర్త అభీష్టగృహమగును. ప్రశ్నకర్త గృహమును తెలిసికొని దానినాధారము చేసికొని సమాధానము తెలుపవలెను.

తకరార్ ఉపకరణము: ఒక గృహములో వచ్చిన శకలము రెండు మూడు గృహములలో వచ్చిన దానిని తకరార్ అందురు. సంస్కృత శాస్త్రజ్ఞులు దీనిని పునరుక్తమనిరి.

ప్రశ్నసమయములో ప్రస్తారమును నిర్మించి శకలము పునరుక్తమై ఏగృహము లో పడినదో చూచి దానినాధారము చేసుకొని ఫలితమును తెలుపవలెను. ఆ శకలము శుభగృహమైన శుభఫలము,అశుభగృహమైన అశుభఫలము కలుగును.

ఈ ఉపకరణములను గ్రహించి ప్రశ్నలకు సమాధానము తెలిసిన కార్యసిద్ధి తప్పక కలుగును.

## 4. ప్రశ్న కథన ప్రకరణము

**1. మొదటి గృహములో విచారణీయ విషయములు :**

శరీరము, అవయవములు, సుఖము, దు:ఖము,జీవనము, జన్మస్థానము, బలము, కార్యారంభము, ప్రయత్నము, రాజనీతి, శాంతి.

**2. ద్వితీయ గృహములో విచారణీయ విషయములు :**

ధనము, ధనమునకు సహాయపడు వస్తువులు, దగ్గరుండు మనుష్యుడు, అజీవనము, దానికి సహాయకుడు, ఆగమనము, ఉద్యమము, క్రయ విక్రయము, ధని, నిర్ధనము, దాత, కృపణము.

**3. తృతీయ గృహములో విచారణీయ విషయములు :**

సహోదరుడు బంధువు, సోదరి, విద్య, సమీప గమనము, శరీరకంపనము, సేవకుడు, ధర్మాచరణము, దేవాలయము.

**4. చతుర్థ గృహములో విచారణీయ విషయములు :**

పొలము, గృహము, తండ్రిస్థితి, భూమిలోని వస్తువు, వృక్షములు, నాటుట, మృతకజనము, కార్యఫలము.

**5. పంచమ గృహములో విచారణీయ విషయములు :**

పుత్రుడు ఆనందముతో పంపు మనుష్యుడు, ఆగమనము, స్నేహము, కుశలప్రశ్న, సమాచారము, వస్త్రము, మంగళకార్యము, ప్రసన్నత విద్య, ఆశ్చర్యము, శుభము, అశుభము, పిత్రుధనము, మారకద్రవ్యములు.

**6. షష్ఠ గృహములో విచారణీయ విషయములు :**

రోగము, దోషము, సేవకుడు,శోకము, గర్భము, చిన్నశరీరము గల పశువు, ఋణము, యాచన, దొంగసొమ్ము, సంతోషము, శత్రువు

**7. సప్తమ గృహములో విచారణీయ విషయములు :**

స్త్రీ, స్వీకారము, ఇద్దరి మిలనము, దొంగ, శత్రుత్వము, ఆగమనము, ఇతర ప్రదేశములో నుంచిన ధనము, జయము, మైథునము, పరదేశ గమనము.

**8. అష్టమ గృహములో విచారణీయ విషయములు :**

భయము, సేవకులు, శోకము, చింత, చెడుస్థితి, ఋణమిచ్చుట, క్లేశము, చెడునీతి, పోయిన ధనము, పర్వతము, కోట ఆలస్యము.

**9. నవమ గృహములో విచారణీయ విషయములు :**

ధర్మము వ్యభిచారము, దూరగమనము, భాగ్యోదయము, దానము, స్వప్నము, విద్య, ఇష్టదైవ పూజ, సన్యాసధర్మము, ఆశ్రమము, స్థాపించు ధనము.

**10. దశమ గృహములో విచారణీయ విషయములు :**

రాజ్యము, అధికారము, కీర్తి, ఉన్నతి, రాజబలము, తంత్రము, ఉద్యమము, ఔషధము, గురువు మాత్రుసేవ, మేఘము, మంత్రము, యంత్రము, బంధువు, స్వామి వైద్యుడు.

**11. ఏకాదశ గృహములో విచారణీయ విషయములు :**

మిత్రవృద్ధి మంత్రి, సాత్విక విషయము, ఇష్టలాభము, సిద్ధి, ఆశ, భాగ్యోదయము, అమాత్యుడు, అధికారి, ఈశ్వరపూజ, సత్యము, అసత్యము.

**12. ద్వాదశ గృహములో విచారణీయ విషయములు :**

ఎద్దులు మున్నగువాటి బంధనము, శత్రువు, జైలు, ఋణమోచనము, జైలు నుండి పంపుట, ఖర్చు, కష్టము తొలగుట.

**ప్రశ్న భేదములు :**

ఖారిజ్ శకలము నిర్గమము (వెళ్ళేవి)
దాఖిల్ శకలము ఆగమము (వచ్చేవి)

సావిత్ శకలము స్థిరము – అవి మూడు విధములైన బేధములతో ప్రశ్నలుండును. వీటికన్న వేరైన ప్రశ్నలు భూమిపై అతిస్వల్పముగా నుండును.

ముష్టిప్రశ్న, మూకప్రశ్న, వర్షపత్ర సాధనము, కార్యసిద్ధి, సమయము, దొంగపేరు తెలిసికొనుట అను ఐదు ప్రశ్నలకు ఇంక్విలాబ్ చేయనవసరములేదు. అన్ని ప్రశ్నలకు ప్రస్తారమును నిర్మించవలెను.

శుభసమయమును చూచి పాచికలను వేసి ప్రస్తారమును నిర్మించవలెను. తర్వాత ఇంక్విలాబ్ నిర్మించి బలాబల విచారము చేయవలెను.

ప్రశ్నగృహము ప్రధానమైనది. అదే విధముగా పద్నాలుగు పదిహేనవ గృహములు ప్రశ్న గృహములగును.

**ఖారిజ్ (నిర్గమ) ప్రశ్న :** విడుదలగుట, ఇచ్చుట,ద్రవ్యము ఖర్చుగుట మున్నగు ప్రశ్నలలో ముందు తెలిపిన మూడు గృహములలో ఖారిజ్ శకలము వచ్చిన కార్యము సిద్ధించునని తెలుపవలెను. శుభశకలము వచ్చిన సుఖముగా కార్యము సిద్ధించును. అశుభ శకలము వచ్చిన శ్రమతో కార్యము సిద్ధించును.

**దాఖిల్ (ఆగమము)ప్రశ్న :** శకలము మూడు గృహములలో వచ్చిన కార్యమునకు హాని కలుగును. శుభశకలము వచ్చిన పరిశ్రమ చేయకున్నను, అశుభ శకలము వచ్చిన పరశ్రమ చేసినను కార్యహాని కలుగును.

**సావిత్ (స్థిర)ప్రశ్న :** శకలము మూడు గృహములలో వచ్చిన కార్యము జరుగునని ఆశ కలుగును.కాని కార్యము సిద్ధించదు.మున్కలీబ్ శకలము వచ్చిన ఆలస్యముగా కార్యము సిద్ధించును.శుభశకలమైన సంపూర్ణముగ కార్యము సిద్ధించును.అశుభ శకలమైన అల్పకార్యసిద్ధి కలుగును.

లాభప్రశ్నలో మూడు గృహములలో దాఖిల్ శకలము వచ్చిన కార్యసిద్ధి జరుగును.శుభ శకలమైన కష్టపడకుండ, అశుభశకలమైన పరిశ్రమతో ఆలస్యముగా కార్యము సిద్ధించును.

ఖారిజ్ శకలము మూడు గృహములలో వచ్చిన కార్యము జరుగదు. శుభశకలము వచ్చిన పరిశ్రమ లేకుండ, అశుభ శకలమైన పరశ్రమ చేసినప్పటికి కార్యసిద్ధి జరగదు.

మూడు గృహములలో సావిత్ శకలము వచ్చిన ఆలస్యముగా కార్యము సిద్ధించును. అశుభ శకలమైనకార్యము సిద్ధించదు.మధ్యమ శకలము వచ్చిన కార్యసిద్ధి జరుగును. శుభ అశుభ మున్కలీబ్ శకలము వచ్చిన కార్యసిద్ధి కలుగదు.

**స్థిరప్రశ్న :** గృహనిర్మాణము, తోట నిర్మాణము.

స్థిరప్రశ్నలో మూడు ప్రశ్నలలో సావిత్ శకలము వచ్చిన కార్యసిద్ధి. శుభ శకలమైన సుఖముతో, అశుభ శకలమైన కష్టముతో కార్యము సిద్ధించును.

మూడు గృహములలో ఖారిజ్ మున్కలీబ్ శకలము వచ్చిన స్థిరకార్యము నశించును.

పదమూడవ పద్నాలుగవ గృహములో శుభశకలము వచ్చిన కార్యసిద్ధి. అశుభ శకలము వచ్చిన కార్యహాని మధ్యమ శకలము వచ్చిన స్వల్పముగా కార్యసిద్ధి కలుగును. ఈ విధముగా రమలజ్ఞుడు అన్ని ప్రశ్నలను విచారించి ఫలితమును తెలుపవలెను.

## ఆయువిచారము (ప్రథమ విచారము)

మొదటి గృహములో ఆయువిచారము చేయవచ్చును.

నా ఆయువు ఎంతబాకీ ఉన్నది. నా జీవితము ఏవిధముగా నుండును. ఈ ప్రశ్నకు సమాధానము తెల్పుటకు రమలజ్ఞుడు పాచికలను వేసి ప్రస్తారమును నిర్మించవలెను. ప్రథమ నాల్గవ శకలములను గుణించి శకలమును నిర్మించి ముందు తెలుపు విధముగా తెలియజేయవలెను.

మొదటి శకలము దాఖిలమైన అధికమైన ఆయువున్నదని తెలుపవలెను. సావితమైన అల్పాయువు మున్కిలాబ్‌యైన అతితక్కువ ఆయువు, ఖారిజ్‌యైన చాల తక్కువ ఆయువుండును. శుభశకలమైన సుఖపూర్వకముగా అశుభ శకలమైన దు:ఖముతో జీవితము గడుపును.

### 1. ఆయు సంఖ్య విచారము :

ఆయుసంఖ్యను తెలిసికొనుటకు మొదట విజదహపంక్తి క్రమములో పదహారు శకలములను నిర్మించవలెను. మొదటి కోష్టకములో ఒకటినుండి పదహారు సంఖ్యలను వ్రాయవలెను.

ప్రథమకోష్టములో ఒక అంకమునుంచి రెండవ కోష్ఠములో రెండవ అంకమునుంచవలెను. తృతీయాది కోష్ఠములలో ముందు కోష్ఠములోని అంకము నకు ఒక్కొక్కటి వృద్ధిచేసి లిఖించవలెను. ఈ విధముగా 256 కోష్ఠములలో అంకములను లిఖించి ఆయువును నిర్ణయించవలెను.

| విజదహ పంక్తి శకలము | OOIO | OIII | IOOO | IIOI | OOOO | OIOI | IOII | IIIO | OOII | OIIO | IOOI | IIOO | OOOI | OIOO | IOIO | IIII |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 |
| 2 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 |
| 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 |
| 4 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 | 20 | 21 | 22 |
| 5 | 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 | 20 | 21 | 22 | 23 | 24 | 25 | 26 |
| 6 | 16 | 17 | 18 | 19 | 20 | 21 | 22 | 23 | 24 | 25 | 26 | 27 | 28 | 29 | 30 | 31 |
| 7 | 22 | 23 | 24 | 25 | 26 | 27 | 28 | 29 | 30 | 31 | 32 | 33 | 34 | 35 | 36 | 37 |
| 8 | 29 | 30 | 31 | 32 | 33 | 34 | 35 | 36 | 37 | 38 | 39 | 40 | 41 | 42 | 43 | 44 |
| 9 | 37 | 38 | 39 | 40 | 41 | 42 | 43 | 44 | 45 | 46 | 47 | 48 | 49 | 50 | 51 | 52 |
| 10 | 46 | 47 | 48 | 49 | 50 | 51 | 52 | 53 | 54 | 55 | 56 | 57 | 58 | 59 | 60 | 61 |
| 11 | 56 | 57 | 58 | 59 | 60 | 61 | 62 | 63 | 64 | 65 | 66 | 67 | 68 | 69 | 70 | 71 |

| విజదహ పంక్తి శకలము | OIOO | OIII | OOOI | IOII | OOOO | IOIO | IIOI | O I I I | IIOO | OIIO | IOOI | OOII | IOOO | OOIO | OIOI | IIII |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 12 | 67 | 68 | 69 | 70 | 71 | 72 | 73 | 74 | 75 | 76 | 77 | 78 | 79 | 80 | 81 | 82 |
| 13 | 79 | 80 | 81 | 82 | 83 | 84 | 85 | 86 | 87 | 88 | 89 | 90 | 91 | 92 | 93 | 94 |
| 14 | 92 | 93 | 94 | 95 | 96 | 97 | 98 | 99 | 100 | 101 | 102 | 103 | 104 | 105 | 106 | 107 |
| 15 | 106 | 107 | 108 | 109 | 110 | 111 | 112 | 113 | 114 | 115 | 116 | 117 | 118 | 119 | 120 | 121 |
| 16 | 121 | 122 | 123 | 124 | 125 | 126 | 127 | 128 | 129 | 130 | 131 | 132 | 133 | 134 | 135 | 136 |

## 2. ధనభావ విచారము

ఇద్దరు మనుష్యులలో ఎవరివద్ద అధిక ధనమున్నది? అని ప్రశ్నించిన దానికి సమాధానము తెలుపవలెను.

ప్రశ్నించు వానిది మొదటి గృహము మూడవ గృహము అతని సోదరునిది, మూడవది కుమారునికి, ఐదవది ఏడవది భార్యాగృహముగా భావించవలెను.

రెండు ధనస్థానములలో ఎవరి గృహములో శుభాదాఖిలము లేక శుభ సాబిత శకలమున్న అతనిది అధిక ధనమని భావించవలెను. రెండు గృహములలో సమాన శకలము వచ్చిన సమానముగా ధనముండునని తెలుపవలెను. అశుభ ఖారిజ్ శకలము వచ్చిన గృహము కలిగిన వ్యక్తికి ధనముండునని తెలుపవలెను. శుభ ఖారిజ్, అశుభ మున్కిలీబ్ లేక శుభ ముంకిలీబ్ ధనస్థానములో వచ్చిన కొద్దిగా ధనముండునని తెలుపవలెను,

## 3. స్వప్న విచారము - తృతీయగృహము

ప్రస్తారము చేసిన తర్వాత మూడవ శకలముతో శకున పంక్తి మూడవ శకలమును గుణించినవచ్చు శకలముతో ప్రస్తారము మొదటి శకలముతో గుణించిన ఉత్పన్నమగు శకలమునసుసరించి వక్ష్యమాన రీతిలో ఫలితమును తెలుపవలెను.

శుభ శకలమైన స్వప్నము శుభమునిచ్చునని, అశుభఫలమైన స్వప్నము అశుభమునిచ్చునని, మధ్యమఫలమైన మధ్యమ ఫలితమును తెలుపవలెను.

## 4. చతుర్థ గృహ విచారము

ఏస్త్రీయైన వచ్చి ఈ విధముగా ప్రశ్నించిన-

నేను ఇతర పతిని కోరుతున్నాను. కావున మొదటి పతి మంచివాడా లేక రెండవ వాడు మాంచివాడా!

లేక పురుషుడు ప్రశ్నించిన – నేను వేరొక స్త్రీని కోరుతున్నాను. మొదటిది మంచిదా లేక రెండవది మంచిదా?

దీనికి సమాధానము తెలుపుటకు ప్రథమ,ద్వితీయ, ప్రథమ దశమ గృహములను గుణించి రెండు శకలములను నిర్మించవలెను.

రెండింటిలో మొదటిది శుభమైన మొదటివాడు లేక మొదటిది రెండవ శకలము శుభమైన రెండవవాడు లేక రెండవది మంచిదని తెలియజేయవలెను.

**ధన విచారము :**

**భూమిలోపల ధనమున్నదా? లేదా?**

ఈ విధముగా ప్రశ్నించిన పాచికలను వేసి ప్రస్తారము చేయవలెను. నాల్గవ ఆరవ శకలములను గుణించి ఒక శకలమును నిర్మించవలెను. శకలము 'ఉ కలా' లేక 'దాఖిల్' యైన భూమిలోపల ధనమున్నదని, ముంకిలాబ్‌యైన కొద్దిగా ఉన్నదని తెలుపవలెను.

**భూమిలో ఏదిశలో ధనమున్నది ?**

దీనికి సమాధానముగా చతురస్రపు భూమిని నాలుగు భాగములుగా చేయవలెను. వామభాగములో పూర్వ దక్షిణదిశలు, పూర్వదిశకు క్రింద ఉత్తరము, దక్షిణమునకు క్రింద పశ్చిమముగా ఈ క్రింది విధముగా కల్పించ వలెను.

| | |
|---|---|
| పూర్వ | దక్షిణ |
| ఉత్తర | పశ్చిమ |

పాచికలను ప్రస్తారము చేసి నాల్గవ శకలము ఏదిశకు చెందినదైన ఆదిశలో ధనమున్నదని తెలుపవలెను.

**5. సంతాన విచారము**

ఏవరైనవచ్చి నాకు సంతానము కలుగునా? అని ప్రశ్నించిన ప్రస్తారము

నిర్మించి ప్రథమ పంచమ శకలములను గుణించి ఒకశకలము, ఆరవ ఏడవ శకలములను గుణించి రెండవ శకలమును నిర్మించవలెను. ఈ రెండింటిని జోడించి ఒక శకలము నిర్మించవలెను.

ఆ శకలము శుభదాఖిలమైన సంతానమగును. అశుభదాఖిలమైన సంతానము కలిగి మరణించును. శుభ సావిత్ లేక శుభమున్కిలాబ్యైన ఆలస్యముగా సంతానమగును. ఆశుభమున్కిెయైన గర్భపాతమగును. ఖారిజ్ శకలమైన నిశ్చయముగా సంతానము కలుగదని తెలుపవలెను.

**నాకు ఎంతమంది సంతానము కలుగును?**

అని ప్రశ్నించిన పాచికలు వేసి ప్రస్తారము చేసి ప్రథమ సప్తమ శకలములను గుణించి ఒక శకలమును నిర్మించవలెను. ఆశకలము సూర్యునిదైన నలుగురు శుక్రునిదైన ఆరుగురు,బుధునిదైన ఇద్దరు, చంద్రునిదైన ఐదుగురు శనిదైన ఒకడు,బృహస్పతియైన ముగ్గురు, కుజునిదైన నలుగురు సంతామని తెలుప వలెను. రాహు కేతు శకలములైన గర్భము పోవునని తెలుపవలెను.

**నాస్త్రీకి గర్భము కలుగునా? లేదా?**

ఈ ప్రశ్నకు పాచికలువేసి ప్రస్తారము చేసి ప్రథమ సప్తమ శకలములు గుణించి ఒక శకలమును నిర్మించవలెను.ఇది దాఖిల్ లేక సాబితమైన నిశ్చయముగా గర్భము కలుగును.ఖారిజ్ ముంకిలీబ్యైన సంతానము కలుగదని తెలుపవలెను. ఇదే విధముగా షష్ఠ సప్తమ శకలములను గుణించి కూడ ఈ విధమైన ఫలితమును తెలుపవచ్చును.

**గర్భములోనున్నది పుత్రుడా?పుత్రికా?**

పాచికలు చేసి ప్రస్తారము చేసి ప్రథమ సప్తమ శకలములను గుణించి ఒక శకలమును చేయవలెను.దానిని ఐదవ శకలముతో గుణించగా వచ్చిన శకలము పురుష సంజ్ఞకమైన పుత్రుడు స్త్రీ నపుంసక సంజ్ఞకములైన స్త్రీగా తెలుపవలెను.

**నపుంసక జ్ఞానము**

ప్రథమ సప్తమ శకలములను గుణించగా వచ్చిన శకలము దానిని పంచమముతో గుణించగా వచ్చిన రెండవ శకలము, ఐదవ శకలము ఈ మూడు శకలములు నపుంసకములై పృధ్వీతత్వములోనున్న నపుంసక పుత్రుడు కలుగునని తెలుపవలెను.

**సంతానమునకు దీర్ఘాయువుండునా ? అల్పాయువా ?**

ప్రస్తారములను నిర్మించి ఐదు ఏడవ శకలములను గుణించి ఒకశకలము నిర్మించవలెను. శుభ శకలమైన దీర్ఘాయువు, అశుభ శకలమైన అల్పాయువు మధ్యమమైన మధ్యమాయువుగా తెలుపవలెను.

**సంతానము ధనవంతుడగునా లేక దరిద్రుడగునా ?**

ప్రస్తారమును చేసి ఐదు ఎనిమిదవ శకలములను గుణించి ఒకశకలము నిర్మించవలెను.దానిని పదిహేనవ శకలముతో గుణించి ఒకశకలము నిర్మించవలెను. ఆశకలము శుభ శకలమైన ధనవంతుడు, అశుభ శకలమైన దరిద్రునిగా తెలుపవలెను.

**6. షష్ఠమగృహ విచారము**

రోగికి ఆరోగ్యము కలుగునా ? లేదా ? అని ఎవరైన ప్రశ్నించిన పాచికలు వేసి ప్రస్తారము చేయవలెను. ప్రథమ షష్ఠమ గృహములు రోగమునకు, నాల్గవది ఔషధమునకు పదవది వైద్యునికి,పదకొండవ పన్నెండవ గృహములు దీర్ఘ రోగమునకు సంబంధించినవి.

ముందు తెల్పిన గృహములలో శుభశకలములు వచ్చిన ఆ విషయములో శుభము, అశుభ శకలములు వచ్చిన అశుభము, మధ్యమ శకలములు వచ్చిన మధ్యమ స్థితి తెలుపవలెను.

షష్ఠమ గృహములో శుభఖారిజ్. మున్కీలీబ్ శకలములు వచ్చిన రోగము నుండి ముక్తిని పొందును.

అగ్నితత్వమైన పిత్తప్రకోపము, వాయుతత్వమైన వాతరోగము, కఫతత్వమైన కఫరోగము, పృధ్వితత్వమైన అజీర్ణము రక్తవికార, వ్రణములకు సంబంధించిన రోగముగా తెలుపవలెను.

**రోగికి మృత్యువు కలుగునా లేక బ్రతుకునా ?**

ప్రస్తారము నిర్మించి ప్రథమ షష్టమ శకలములను గుణించి ఒక శకలమును నిర్మించవలెను. ఆశకలము శనిదైన తప్పక మృత్యువు కలుగును. వేరే గ్రహమైన రోగి జీవించునని తెలుపవలెను.

**7. సప్తమ గృహము (చోరప్రశ్న)**

**పోయిన వస్తువు ఎక్కడున్నది ? అని ఎవరైన ప్రశ్నించిన**

రమలజ్ఞుడు ప్రస్తారమును నిర్మించిన హెూమరా ౖ౩, నకీ ౖ౩ శకలము రాకున్న దొంగతనము చేయలేదని ప్రశ్నకర్త గృహములో వస్తువున్నదని తెలుపవలెను. ప్రస్తారములు కబ్జుల్ ఖారిజ్, అతబేఖారిజ్ శకలములు రాకున్న దొంగతనము జరుగలేదు. వస్తువు ఇంటిలో ఉన్నదని తెలుపవలెను. దీనికి భిన్నముగా వచ్చిన దొంగ వస్తువును దొంగిలించెనని తెలుపవలెను.

**దొంగ తనవాడా ? లేక పరాయివాడా ?**

ప్రస్తారము నిర్మించి అన్ని శకలముల సంఖ్యలను కలిపి (రేఖలు రెండు బిందువు లగును) మూడుచే భాగించవలెను. 1శేషము వచ్చిన ఇంటివాడు, 2 శేషము వచ్చిన సమీపమున నున్నవాడు, 3శేషము వచ్చిన దొంగగా తెలుపవలెను.

**దొంగ ఊరివాడా ? లేక బయటివాడా ?**

ప్రస్తారములో మొదటి నాల్గవ ఏడవ పదవ శకలములను గుణించి రెండు శకలములను చేయవలెను. ఈరెండింటి యోగముతో ఒక శకలము చేయవలెను.

దాఖిల్, సాబిత్ శకలములు వచ్చిన దొంగ ఆ ఊరివాడని తెలుపవలెను. ఖారిజ్ శకలము వచ్చిన ఊరినుండి వెళ్ళినాడని, మున్కిలీబ్ శకలము వచ్చిన ఊరినుండి వెళ్ళుటకు ప్రయత్నము చేయుచున్నాడని తెలుపవలెను.

**తనవారు పరాయివారిలో ఎవరు దొంగ ?**

ఈ ప్రశ్నను వేసి ప్రస్తారము నిర్మించి ఎనిమిదవ, పన్నెండవ పద్నాలుగవ పదిహేనవ శకలములపై నున్న రేఖాబిందువులను తీసికొని ఒక శకలమును నిర్మించి ముందు తెలిసిన విధముగా ఫలితమును తెలుపవలెను.

వచ్చిన శకలము ప్రథమగృహమైన ఇంటి మనుషులుగా తెలుపవలెను. రెండవ గృహమైన గృహ సంబంధ వ్యక్తులు, మూడవ గృహమైన బంధువులు, మిత్రుడు సోదరుడు సోదరి వారిలో ఒకరు, నాల్గవ గృహమైన తండ్రికి సంబంధించిన లేక తండ్రి, పితామహుడు,పొలము చేయువాడు, ఐదవ గృహమైన సేవకుడు, ప్రేమికుడు, వేశ్య, నృత్య కళాకారుడు, ఆరవ గృహమైన దాసుడు, దాసి సేవకుడు, ఏడవ గృహమైన దాయాదులు, స్త్రీ ఎనిమిదవ గృహమైన ఇంద్రజాలకుడు పథికుడు ప్రేతకర్మ చేయువాడు, తొమ్మిదవ గృహమైన దారిలో నున్నవాడు, తపస్వి, అతిథి; పదవగృహమైన రాజు, శ్రేష్ఠపురుషుడు, పదకొండవ గృహమైన మిత్రుడు మంత్రి; పన్నెండవ గృహమైన కారాగారములో నుండు

వాడు, జాగరణము చేయువాడు నీచపురుషుడు వీరిలో ఎవరినైన దొంగగా తెలుపవలెను.

పూర్వోక్త శకలము పదమూడవ, పద్నాలుగవ, పదిహేనవ, పదహారవ, గృహములో నున్న దూరదేశమునకు దొంగ పాపరపోయెనని తెలుపవలెను.

**దొంగ దూరదేశమునకు వెళ్ళెనా లేక దగ్గరలో ఉన్నాడా ?**

ప్రస్తారమును నిర్మించి తొమ్మిదవ గృహమును గ్రహించవలెను. తొమ్మిదవ గృహము ఖారిజ్‌యైన దొంగ దగ్గరగా ఉన్నాడు.

తొమ్మిదవ మూడవ శకలములు ఖారిజ్‌యైన వాటిలో బలమైనదాని నను సరించి ఫలితము తెలుపవలెను.రెండింటిలో ఖారిజ్ శకలము రాకున్న దొంగ ఊరిలో ఉన్నాడని తెలుపవలెను.

పదవ శకలపు దిశననుసరించి దొంగ వెళ్ళిన దిశను తెలుపవలెను. తొమ్మిదవ శకలముననుసరించి దొంగ ఎంత దూరములో ఉన్నాడో తెలుపవలెను.విజ దహపంక్తి క్రమములో ఆసంఖ్యలతో సమానమైన దూరములో దొంగ ఉన్నాడని తెలుపవలెను.

**దొంగరూపము ఏవిధముగా నున్నది ?**

ప్రస్తారము నిర్మించి ఏడవ శకలము అబ్దహ పంక్తిలోనున్న ఆశకలమునకు సమానమైన జాతివర్గము స్వరూపము స్త్రీ పురుషుడు మున్నగు భేదములను తెలుపవలెను.

**దొంగిలించిన వస్తువు దొరుకునా ? లేదా ?**

ప్రస్తారములో రెండవ పదకొండవ ఒకటవ పద్నాలుగవ శకలములను గుణించి రెండు శకలములను నిర్మించి వాటిని గుణించి మరల ఒక శకలమును తయారు చేయవలెను. వచ్చిన శకలము దాఖిల్, బయాజ్‌యైన ధనము వెంటనే దొరుకును.ఇతర శకలము వచ్చిన ధనము దొరుకదని తెలుపవలెను. పదిహేనవ గృహము ఉకలా శకలమైనను ధనము లభించదు.

**8. అష్టమ గృహము (ఋణ ప్రశ్న )**

**అప్పుతీరునా లేదా ? అని ఎవరైన ప్రశ్నించిన**

ప్రస్తారమును నిర్మించవలెను. మొదటి గృహములో కబ్జుదాఖిల్ రెండవ గృహములో అతవేదాఖిల్,ఎనిమిదవ గృహములో కూడ అతవేదాఖిల్ వచ్చిన

అప్పు తొందరగా తీరును.ప్రస్తారములో రెండవ ఎనిమిదవ గృహములో శుభ ఖారిజ్ శకలము వచ్చిన అప్పు ఆలస్యముగా తీరును. మొదటి గృహములో హెూమరా రెండవ గృహములో అంకీశ్, మూడవ గృహములో ఉకిలా శకలము వచ్చిన అప్పుతీరదు. పెరుగుతుండునని తెలుపవలెను.

**9. నవమ గృహము (పరదేశ గమనస్థితి)**

**పరదేశము వెళ్ళిన మనుష్యుడు జీవించెనా ? మరణించెనా ?**

అని ప్రశ్నించిన ప్రస్తారము నిర్మించి ఒకటవ, పదిహేనవశకలముల సున్నలను కలుపవలెను.సున్నల యోగము 32 కన్న ఎక్కువ అయిన తప్పక జీవించి ఉండును.తక్కువైన మరణించెనని తెలుపవలెను.మొదటి గృహము శుభ శకలమైన కష్టము దూరమగునని, అశుభ శకలమైన కష్టములు తొలగవని తెలుపవలెను.

**10. దశమగృహము (విజయము)**

**ఈ వివాదములో నాకు విజయము కలుగునా ? లేదా ?**

ప్రస్తారములో మొదటి గృహము ప్రశ్నించువానిది.ఏడవ గృహము విరోధిది, పదవ గృహము రాజుది.

ఒకటవ పదవ శకలములను జోడించి ఒక శకలము నిర్మించవలెను. ఈ శకలము శుభమైన ప్రశ్నించువానికి జయము కలుగును.తర్వాత ఏడవ పదవ శకలములను జోడించి ఒక శకలము నిర్మించవలెను.

ఈ శకలము శుభశకలమైన విరోధికి జయము కలుగును.రెండు శకలములు శుభమైనవైన ఇద్దరికి సంధి కలుగును. లేక రెండు శకలములలో ఏది బలమైనదైన దానికి జయము కలుగునని తెలుపవలెను.

**11. ఏకాదశ గృహము**

**నాకోరిక తీరునా లేదా ?**

అని ప్రశ్నించిన ప్రస్తారము నిర్మించి ఒకటవ,పదికొండవ,ఒకటవ పద్నాలుగవ శకలములను గుణించి రెండు శకలములను నిర్మించవలెను. ఆ రెండింటిని గుణించి ఒక శకలమును చేయవలెను.ఈ శకలము ప్రస్తారములో ఎక్కడైన ఉన్న మనోరథము పూర్తగును.లేనిచో కోరిక పూర్తిగా తీరదని తెలుపవలెను.

**ఎవరి వలన కోరిక తీరును ?**

ప్రస్తార శకలము ఏగృహములో పడిన ఆగృహ సంబంధ వ్యక్తులద్వారా కోరిక

తీరునని తెలుపవలెను. శుభశకలమైన కార్యసిద్ధి అశుభశకలమైన అసిద్ధి కలుగునని తెలుపవలెను.

**12. ద్వాదశ గృహము**

**దొంగ విడుదలగునా ? లేదా ?**

అని ప్రశ్నించిన ప్రస్తారములో పన్నెండవ గృహము ఖారిజ్ శకలము వచ్చిన దొంగ ముక్తని పొందును. దాఖిల్ శకలము వచ్చిన ఖైది విడుదలకాడు. సాబిత్ శకలము వచ్చిన అత్యంతకష్టముతో చాల దినముల తర్వాత బయటకు వచ్చును. మున్కిలీబ్ శకలము వచ్చిన విడుదలైనను మరల బంధనము కలుగునని తెలుపవలెను.

నాల్గవ పన్నెండవ గృహములో ఖారిజ్ శకలము, పదిహేనవ గృహములో ఉకలా శకలము వచ్చిన బంధనమునుండి బయటపడదని తెలుపవలెను.

## 5. ముష్టి వస్తుజ్ఞాన ప్రకరణము

నాచేతిలో ఏదైన వస్తువు ఉన్నదా? లేదా? అని ఎవరైన ప్రశ్నించిన పాచికలువేసి ప్రస్తారము నిర్మించవలెను. ప్రస్తారములో హుమరా ! లేక నకీ శకలము వచ్చిన పిడికిలో వస్తువున్నదని తెలుపవలెను. పై శకలములు రాకున్న పిడికిలిలో వస్తువులేదని తెలుపవలెను. పై రెండు శకలములు ప్రస్తారములో అనేక చోట్ల వచ్చిన పిడికిలిలో అనేక వస్తువులున్నవని తెలుపవలెను.

చతుర్థ, షష్టమ గృహములో దాఖిల్ లేక సావిత్ శకలము వచ్చిన పిడికిలిలో వస్తువుండ వచ్చును. లేక పోవచ్చునని తెలిసికొనవలెను.

**అనేకమంది మనుష్యులలో ఎవరి పిడికిలిలో వస్తువున్నది ?**

ఇక్కడ ఇద్దరేసి మనుష్యులను ఒక్కొక్క పంక్తిగా చేయవలెను. పాచికలను వేసి ప్రస్తారమును నిర్మించవలెను. ఏడవ గృహములో నున్న శకలమునను సరించి సంఖ్యను చేయవలెను. అబ్జద్‌పంక్తి క్రమములో శూన్యములకు కూడ సంఖ్యను చేయవలెను. నవమగృహములో దాఖిల్ లేక సావిత శకలము వచ్చిన దక్షిణ హస్తమువైపు, ఖారిజ్ మున్కిలోబ్ శకలము వచ్చిన ఎడమవైపు పూర్వము తెలిపిన విధముగా సంఖ్యను లెక్కించవలెను. ఏ పురుషుని దగ్గరకు వచ్చినపుడు ఆసంఖ్య సమాప్తమగునో అతని పిడికిలిలో వస్తువున్నదని తెలుపవలెను.

**రెండు పిడికిళ్లలో దేనిలో వస్తువున్నది ?**

ప్రస్తారములోని పంచమ షష్ఠమ నవమ శకలములను చూడవలెను. దాఖిల్ సావిత్ శకలములైన దక్షిణ పిడికిలో, ఖారిజ్, మున్కిలీబ్ శకలమైన ఎడమవైపు పిడికిలిలో వస్తువున్న దని తెలుపవలెను.

పిడికిలిలో వస్తువుల విశేషమును ఈ విధముగా తెలుపవలెను. మొదటి శకలముతో వస్తువు కఠినత్వము, మృదుత్వమును, రెండవ శకలముతో వర్ణము, మూడవ శకలముతో స్వరూపము, నాల్గవ శకలముతో పొడవు గుండ్రమును, ఐదవ శకలముతో మూల్యమును,ఆరవ శకలముతో బరువును, ఏడుతో పుష్ప యోగమును, ఎనిమిదితో ద్రవ్యమును,శత్రుత్వ మిత్రత్వము, తొమ్మిదితో పూర్ణము లేక ఖండితము; పదితో రుచిని, పదకొండుతో రచనను, పన్నెండవ శకలముతో ధాతుమూలమును తెలిసికొనవలెను.

రెండవ గృహములో అగ్నితత్వ శకలము వచ్చిన కాంతివంతమైన వస్తువుగా తెలుపవలెను.

మొదటి గృహములో జలతత్వ శకలము పడిన దూదితో చేసిన బంతిగా తెలుపవలెను.

మొదటి గృహములో వాయుతత్వ శకలము వచ్చిన ధృడమైన వస్తువుగా తెలుపవలెను.

మూడవ గృహములో బయాజ్ శకలము వచ్చిన వస్తువు మధ్యలో శూన్యముండునని తెలుపవలెను.

మూడవ గృహములో తరిఖా శకలము వచ్చిన వస్తువు త్రిభుజాకారముగా నున్న రంధ్రముగల వస్తువని తెలుపవలెను.

మూడవ గృహములో ఉకలా శకలము వచ్చిన వస్త్రసంబంధ వస్తువని తెలుపవలెను.

తొమ్మిదవ గృహములో వాయుతత్వ శకలము వచ్చిన రోమ (వెంట్రుక)యుక్త వస్తువువని తెలుపవలెను.

పద్నాలుగవ గృహములో ఉకలా శకలము వచ్చిన అగ్నితో కాలిన వస్తువని తెలుపవలెను.

ఈ విధముగా పిడికిలిలోనున్న వస్తువులను తెలుపవలెను. వీటి గురించి విశేష పరిజ్ఞానము కొరకు శకలముల లక్షణములను తెలిసికొనవలెను. శకలముల మృదుత్వాది సంజ్ఞలు పట్టిక రూపములో తెలియజేతబడును.

## ముష్టి వస్తుజ్ఞాన చక్రము

| శకలముల నామము | ఆకృతి | మృదుత్వాదులు | వర్ణము | ఆకృతి | స్థానము | మౌల్యము | పరిమాణము | స్వరూపము | శత్రుత్వము | ఖంఢలాది సంజ్ఞ | రసము | నిర్మాణము | ధాతువు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 లాహ్యాన్ | 0111 | మృదు | పీత రక్త | దీర్ఘ | నగర వన | బహు | లఘు | ఏక | అగ్ని | ఖండి తము | తీక్ష్ణ కటు | నిర్మా ణము | ధాతు |
| 2 కబ్జుద్దాఖిల్ | 1010 | కఠినము | శ్వేత శ్యామ | వర్తుల | స్వర్ణరౌప్యాపణ | మౌల్య యుత | గురు | యుత | పాషాణము | పూర్ణ | మిష్టాన్న | భూశిల్ప | మూల |
| 3 కబ్జుల్‌ఖారిజ్ | 0101 | కఠిన మృదు | శ్వేత కృష్ణ | దీర్ఘ | పర్వత వన | మౌల్య రహిత | పఘు | యుత | అగ్ని | ఖండి తము | తీక్ష్ణ కటు | నిర్మాణ | ధాతు |
| 4 జమాత్ | 1111 | కఠినము | శ్వేత | చతురస్ర దీర్ఘ | స్వర్ణరౌప్యాపణ | మౌల్య రహిత | గురు | యుత | పాషాణము | పూర్ణ | మిష్టాన్న | భూశిల్ప | మూల |
| 5 ఫరహా | 0010 | మృదు | పీతశ్వేత శ్యామ | వర్తుల | ఆరామ నృత్యస్థాన | అల్ప మౌల్య | లఘు | ఏక | ఆధారము | ఖండి తము | మిష్టాన్న | శిల్ప | జీవ |
| 6 ఉకలా | 0110 | కఠిన మృదు | శ్యామ | వర్తుల | సాంధ కారస్థాన | మౌల్య యుత | గురు | ఏక | పాషాణము ఆధారము | పూర్ణ | మిష్టాన్న హేతు | శిల్ప | మూల |
| 7 అంకీశ్ | 1110 | మఠిన మృదు | కృష్ణ | కోణ రహిత | స్వర్ణరౌప్యాపణ | మౌల్య రహిత | లఘు | యుత | పాషాణము | ఖండి తము | నికృష్టామ్ల | భూశిల్ప | మూల |
| 8 హుమరా | 1011 | కఠినము | రక్త | వర్తుల | హింస శస్త్రవైద్య | అల్ప మౌల్య | గురు | ఏక | ఆధారము | ఖండి తము | మిష్టాన్న | శిల్ప హేతు | జీవ |

## ముష్టి వస్తుజ్ఞాన చక్రము

| శకలముల నామము | ఆకృతి | మృదుత్వాదులు | వర్ణము | ఆకృతి | స్థానము | మౌల్యము | పరిమాణము | స్వరూపము | శత్రుత్వము | ఖంఢలాది సంజ్ఞ | రసము | నిర్మాణము | ధాతువు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 9 బయాజ్ | 1101 | మృదు | శ్వేత | విస్తీర్ణ దీర్ఘ | క్ష్ ఆ ప్రవాహ | మధ్యమ | లఘు | యుత | జల | ఖండితము | క్షార | శిల్ప | మూల |
| 10 నుస్రుతా ఖారిజ్ | 0011 | కఠినము | పీత | దీర్ఘ వన | నగర | అతి | గురు | ఏక | అగ్ని | పూర్ణ కటౌ | తీక్ష్ణ | నిర్మాణ | ధాతు |
| 11 మస్రుద్దాఖిల్ | 1100 | మృదు | శ్యామ | విస్తీర్ణ దీర్ఘ | ఆరామ పాఠశాల | అతి | లఘు | యుత | జల | పూర్ణ | క్షార మిష్ట | శిల్ప | మూల |
| 12 ఖారిజ్ | 0001 | కఠినము | పీత శ్యామ | దీర్ఘ | నగర వన | హీన | గురు | ఏక | అగ్ని | ఖండిత | తీక్షకటు | నిర్మాణ | ధాతు |
| 13 నకీ | 0100 | కఠిన | పీత శ్యామ | విస్తీర్ణ దీర్ఘ | వన గ్రామ | హీన | లఘు | ఏక | జల | ఖండితము | అసత్ క్షార | శిల్ప | మూల |
| 14 అతవేదాఖిల్ | 1000 | మృదు | శ్వేత హరిత | వర్తుల | వన క్షేత్ర | స్వల్ప | లఘు | ఏక | ఆధార | ఖండిత | మిష్టాన్న | శిల్ప | జీవ |
| 15 ఇజ్జతమా | 1001 | మృదు | హరిత | వర్తుల | చిత్రాసన | అల్ప | గురు | ఏక | ఆధార | పూర్ణ | మిష్టాన్న | శిల్ప | జీవ |
| 16 తరిఖా | 0000 | కఠిన మృదు | హరిత శ్వేతశ్యామ | విస్తీర్ణ దీర్ఘ | కృషి మార్గ | మౌల్యవాన్ | గురు | యుత | జల | ఖండితము | తిక్త | శిల్ప | మూల |

## 6. సంవత్సర ఫల ప్రకరణము

సంవత్సర ఫలమును తెలిసికొనుటకు రమల శాస్త్రజ్ఞుడు సాయన మేషములో రవి ఉన్నప్పుడు పూర్వాహ్ణములో స్నానాది కృత్యములాచరించి తన ఇష్టదేవతను గురువును ప్రార్థించి పాచికలను వేయవలెను.

భూమిపైనున్న మనుష్యుల సుఖదుఖములను తెలిసికొనుటకు దేశ సుఖమును కోరి రమలజ్ఞుడు సంవత్సర ప్రారంభ దినమున లేక అన్యశుభదినమునగాని పాచికలను చేయవలెను.

వర్షఫలములో పన్నెండు శకలముల ఫలితమును తెలియజేయవలెను. శుభ శకలము పడిన ఆగృహ సంబంధ వస్తువుల సమృద్ధి, అశుభ శకలము పడిన గృహసంబంధ వస్తుహానిని గూర్చి తెలుపవలెను. ఏదైన గృహములో అశుభ శకలము పడినను ఆశకలము శకున పంక్తిలో తన గృహమునకు సంబంధించినదైన వృద్ధిని కలిగించును. పూర్వము తెల్పిన శకలము బలమైనదై శకున పంక్తిలో తన గృహమునకు సంబంధించినదైన వృద్ధిని కలిగించును.

ఏగృహములోనైన ఖారిజ్ శకలము పడిన అది వ్యయసంబంధ ఫలము నిచ్చును. ఏ గృహములోనైన దాఖిల్ శకలము పడిన ఆగమ (ప్రాప్తి) సంబంధ ఫలమును తెలుపవలెను.

మున్కిలాబ్ శకలము పడిన ఖారిజ్‌తో సమానమైన,సాబిత్ శకలము పడిన దాఖిల్‌తో సమానమైన ఫలితము కలుగును. మాసఫలితములను తెలిసికొనుటకు ప్రథమాది గృహబలముల ననుసరించి ప్రథమాది మాసములను గ్రహించవలెను. ఏగృహములో శుభ శకలము పడునో ఆమాసము శుభమును, ఏగృహములో అశుభ శకలము పడునో ఆమాసము అశుభఫలమును, ఏగృహములో మధ్యశకలము పడునో ఆమాసములో మధ్యమ ఫలమునిచ్చునని తెలుపవలెను.

**సావిత ప్రస్తారము :**

దశాఫలము తెలిసికొనుటకు పాచికలను వేసి ప్రస్తారమును నిర్మించవలెను. ఆ ప్రస్తారమునకు పదమూడవ పదవ పదకొండవ పద్నాలుగవ శకలముచే రెండవ ప్రస్తారము నిర్మించవలెను. అనగా మొదటి దానికి బదులుగా పదమూడు, రెండవదానికి బదులుగా పది, మూడవదానికి బదులుగా పదకొండు, నాల్గవదానికి బదులుగా పద్నాలుగవ శకలము తలంచి రెండవ ప్రస్తారము చేయవలెను.

ఈ ప్రస్తారములో మొదటి దానితో పదమూడవది సమానమైనది, రెండవదాని

తుల్యము పద్నాలుగవ శకలమైన ఆప్రస్తారము సాబిత సంజ్ఞకమగును. ఈ విధముగా శకలము దొరకకున్న మరల 13,10,11,14 శకలములతో మూడవ ప్రస్తారమును నిర్మించవలెను. దీనిలో మొదటి నుండి నాలుగు గృహములు, 13,10,11,14 శకలములతో కలిసిన సావిత సంజ్ఞక ప్రస్తారమగును. ఈ విధముగా సాబిత సంజ్ఞక ప్రస్తారముత్పన్నమగు వరకు ఈ క్రియను చేయవలెను. మొదటి ప్రస్తారముచే మొదటి భాగమునకు, రెండవ ప్రస్తారమునతో రెండవ భాగమునకు ఈ విధముగా ఆరు ప్రస్తారములకు ఆరుభాగములను సాబిత క్రమములో దశాఫలితమును తెలుపవలెను.

ఉదాహరణము : మూడవ ప్రస్తారములో సాబిత సంజ్ఞక ప్రస్తారము వచ్చినదని తలంచిన, ఆసంవత్సరములో దినసంఖ్య 360 రోజులను మూడుతో భాగించిన లబ్దము 120 వంతున వచ్చును. అందువలన మూడు ప్రస్తారములకు దశాదినములు 120 వంతున వచ్చును. ఇది సాబిత దశ.

ప్రత్యేక ప్రస్తారములో అంతర్దశాదికములు వచ్చును. మొదటిసాబిత దశ 120ని 12చే భాగించిన సూక్ష్మ దశాదినములు 10 వచ్చినవి. ఈ విధముగా సూక్ష్మ దశాదినములను గుర్తించి ఫలాదేశము చేయవలెను. మతాంతరములో మాస సంబంధ శకలము సూక్ష్మదశా సంబంధ శకలములను జోడించి ఒక శకలమును నిర్మించి ఆ శకలముతో సూక్ష్మ దశాఫలాదేశము తెలుపవలెను.

ఎవరైన సంవత్సర ఫలితమును అడిగిన ప్రస్తారము నిర్మించి పూర్వకధిత ప్రకారము సాబిత ప్రస్తారమును నిర్మించవలెను. 1 – 13, 4 – 4, 15 – 7, 10 – 16 శకలముల యోగముతో నాలుగు శకలములను నిర్మించవలెను. 1 – 2, 3 – 4 శకలములతో రెండు శకలములను మరల ఆరెండింటితో ఒక శకలమును నిర్మించి సంవత్సర ఫలితమును తెలుపవలెను.

ప్రథమ మాస ఫలమును తెలుపవలెనన్న సాబిత ప్రస్తారమును నిర్మించి నాలుగు శకలములతో ఒక ప్రస్తారము నిర్మించవలెను. ప్రస్తారము యొక్క 1 – 13, 4 – 14, 7 – 15, 10 – 16 శకలములచే నాలుగు శకలములను నిర్మించి వాటితో ఒక శకలము నిర్మించవలెను. ఈ శకలముతో ప్రథమ మాసఫలములను తెలుపవలెను.

ప్రథమమాస ప్రస్తారముతో మాస ప్రస్తారపు మొదటి శకలమును గుణించగా వచ్చిన శకలముతో ద్వితీయ మాసఫలితమును దీనిని ద్వితీయ శకలముతో గుణించిన మూడవ మాసప్రస్తారమగును. ఇదే విధముగా గుణించి పన్నెండు మాసముల ఫలితములను తెలుపవలెను.

**దిన ఫలము :**

ప్రత్యేక దిన ఫలితము తెలిసికొనుటకు పూర్వము వలెనే నాలుగు శకలములను నిర్మించి వాటితో ఒక ప్రస్తారము తయారు చేయవలెను. దానిని ప్రథమ మాసమునకు నిర్మించిన శకలములతో గుణించి ఒక శకలమును నిర్మించవలెను. దీనితో మొదటిరోజు ఫలితము తెలుపవలెను. ఇదే విధముగా రెండవ మాసపు శకలముతో రెండవ రోజును మూడవ మాసపు శకలముతో మూడవ రోజు శకలమును నిర్మించి ఫలితమును తెలుపవలెను.

**1. లహ్యాన్ శకల ఫలము :**

సంవత్సర శకలము లాహ్యాన్ వచ్చిన ఆసంవత్సరములో అందరికి సుఖ సంతోషము లుండును. శుభకర్మ నిరతులగుదురు. పంటలు పండును. అతివృష్టి భయము.

**2. కబ్జుద్దాఖిల్ శకల ఫలము :**

వ్యాపారములో లాభము, పుణ్యకార్యముల వృద్ధి, వృక్షములు అనేక ఫలములనిచ్చును. వాటిని తినుటచే జనులు సుఖమును పొందెదరు. వస్తువుల ఉత్పత్తి జరుగును. రాజులకు సుఖముండును నీతిమార్గములోనుందురు. ప్రజా పాలనము సక్రమముగా జరుగును. సుఖసంసార జీవనము, ప్రజలకు ఆరోగ్యము, నిర్భయముండును.

**3. కబ్జుల్ఖాలిజ్ శకల ఫలము :**

ఆటంకములు. అధికవృష్టి, వేసవిలో అధిక ఉష్ణము, రాజుల అన్యాయము, ప్రతి గృహములో వివాదము, నీచజనుల ప్రాబల్యము, దొంగల విహారము, జలము, అగ్ని వలన వస్తువుల వలన హాని, సర్పాదుల వృద్ధి, ప్రజల ఆకస్మిక మృత్యువు.

**4. జమాత్ శకల ఫలము :**

వస్తువుల వృద్ధి, ప్రజల సుఖము, నీతిమార్గము ప్రవర్తనము, కఫాది భయము, ఈ ఫలితము ఉత్తర పశ్చిమ దేశములలో నగును.

**5. ఫరహా శకల ఫలము :**

ధనవృద్ధి, గృహములో మంగళ కార్యములు, ప్రజలకు సుఖసంతోషాలు, సంతాన వృద్ధి, అన్నాది వస్తువులు చవకగా నుండును. అప్పుడప్పుడు అధిక ధరలుండును. రాజులు కార్యములందు సఫలులగుదురు, సమయములో వర్షము, ధాన్యముల వృద్ధి.

**6. ఉకలా శకల ఫలము :**

అన్నాదులకు అలఅగక మూల్యము, మనుష్యులకు అనేక విధములైన

రోగములు, మనుష్యులతో ఉద్విగ్నము (కంగారు పడుట) అనావృష్టి వాయు ప్రకోపము,రాజుల అన్యాయ పాలనము,నీచజనులకు ఊపద్రవము, మధ్య ప్రదేశపు రాజు శక్తివంతుడగును.

**7. అంకీశ్ శకల ఫలము :**

అల్పవర్షము, అన్నమునకు అధిక ధర, మనుష్యులకు రోగములు, కార్యసిద్ధిలో కష్టము, వర్షము కురవని మేఘములు, శత్రువుల వలన రాజులకు భయము, ఉత్తమ పురుషులకు కష్టము,ఈఫలము విఏఆషించి పశ్చిమదేశములో కలుగును.

**8. హుమరా శకల ఫలము :**

స్వల్పవృష్టి, వాయుప్రకోపము, దొంగల విహారము, రాజుల అన్యాయ పాలనము, దొంగల వలన ధనహాని, బలహీన ప్రజలు, మనుష్యులకు కష్టము, కార్యములు చేయుట కష్టము, లతావృక్ష ఫలముల వృద్ధి. మనుష్యులకు ద్రవ్యలాభము, హర్షవృద్ధి శిల్పులకు సుఖము, ఈ ఫలము ఆగ్నేయకోణముతో జరుగును.

**9. బయాజ్ శకల ఫలము :**

కార్యసిద్ధి, అధిక వర్షము, మధురమైన భోజనము, ధనవృద్ధి నీతిమార్గమున నడుచు రాజులు, ప్రజల సుఖజీవనము, శాస్త్రానుసారము జనుల స్థితి, జలజీవులకు ఉన్నతి.

**10. నుస్రుల్ఖారిజ్ శకల ఫలితములు :**

వర్షవృద్ధి, వ్యాపారహాని, ప్రజలకు రాజభయము, దొంగలకు సుఖము, అన్నాదులకు సమానభావము,వాయుప్రకోపము, నావలుజలములో మునుగుట, పూర్వదేశరాజుల ప్రాబల్యము,ప్రజలలో రోగములు. ఈ ఫలితములు నైశాపుర ఖారసనస్కంద దేశములలో జరుగును.

**11. నుస్రుద్దాఖిల్ శకల ఫలితము :**

జనులకు సుఖము, హర్షవృద్ధి, భయరహిత జీవనము, నీతిమార్గమున నడుచు రాజులు, అన్నము తక్కువ ధర, సమయానికి తగిన వర్షము, వృక్షముల సుగంధయుత మధుర ఫలములు, శిల్పులకు సుఖజీవనము, ధర్మనిరతులైన ప్రజలు,భయరహితులైన రాజులు, పొలములలో అధికసస్యవృద్ధి, ఈ ఫలితములు తురుష్క నైశాపుర సనస్కంద దేశములలో విశేషించి జరుగును. అన్యదేశములలో సామాన్య ఫలితముండును.

**12. ఖారిజ్ శకల ఫలితము :**

సేవకులకు అల్పలాభము, అల్పవృష్టి, నదులు బావులలో స్వల్పజలము,

అధికమైన చలి,వేడి,వాయుప్రకోపము,నావలు జలములో మునుగుట, అధికవేడి, అధికరోగములు, ప్రజలపై రాజుకు క్రోధము, దేశములో అనేక ఉపద్రవములు హింసక జంతువుల భయము.

**13. నకీ శకల ఫలితము :**

అల్పవృష్టి, అధిక శబ్దము చేయు మేఘములు, మెరుపుల వలన భయము, దొంగల వృద్ధి మనుష్యులలో అధిక నిరాశ,అన్నము అతిమూల్యము, అన్యాయమార్గము, శత్రువృద్ధితో రాజులు ప్రజలు ఉద్విగ్నముతో మెలగుదురు. ఈ ఫలితము తుర్కిస్తాన్ బెంగాల్‌లలో జరుగును.

**14. అతవేదాఖిల్ శకల ఫలితము :**

ఇహములో మంగళకార్యములు, అత్యంత కృషితో జలమయ భూమి రాజులు నీతిమార్గ నిరతులు, అన్నాదులు అని చవక, వృక్షములకు అమృతతుల్య ఫలములు, ధనవృద్ధి, గృహములలో శుభకార్యములు. ఈ ఫలితములు విశేషించి రోమ్ శ్యామ్ దేశములలో జరుగును.

**15. ఇజ్జతమా శకల ఫలితము :**

మనుష్యులకు సుఖజీవనము, శుభకార్యాసక్తి, లేఖకులకు మంత్రులకు ఉన్నతి,రాజులకు సాధారణ ఫలము, తపస్విజనులకు కష్టము, సుగంధ ద్రవ్యములు, రత్నములవృద్ధి. అన్నాదులకు చవక, మనుష్యులకు ద్రవ్యలాభము.

**16. తరీఖా శకల ఫలితము :**

సంవత్సర శకలము తరిఖాయైన ఆ వర్షములో దేశములో వర్షము వాయువు అధికము. దుష్టజనులకు చాడీలు చెప్పువారికి లాభము, దూతలు మిధ్యావాదు లకు వృద్ధి, భూకంపము.జ్యోతిషులకు వృద్ధి జరుగును.

ఈ ఫలితములు విశేషించి వాయవ్యకోణ స్థిత దేశములలో జరుగును.

ఈ విధముగా సంవత్సరములో జరుగు శుభాశుభ ఫలితములు శకలముల ద్వారా తెలిసికొనవలెను.

## 7. రమల ప్రశ్న ప్రకరణము

వివిధ ప్రశ్నలకు రమలజ్ఞుడు ఏవిధముగా సమాధానము చెప్పవలెనో తెలియ జేయబడును.

**1. కార్యావధి ప్రశ్న :**

**నా పని ఎన్నిదినములలో ఏవారము జరుగును ?**

అని ప్రశ్నించిన రమలజ్ఞుడు పాచికలను వేసి ప్రస్తారమును నిర్మించవలెను. ప్రథమ, పంచమ, రెండవ, మూడవ, ఏడవ, నాల్గవ ఎనిమిదవ శకలములతో ఇన్కిలాబ్ నిర్మించవలెను. ఆ విధముగా నాలుగు శకలములను నిర్మించి పదహారు శకలములను నిర్మించవలెను. దీనిలో 14వ గృహ శకలమును చూచి దానిలో ఎన్ని అంకములు వచ్చునో అన్ని దినములలో ఆశకలపు స్వామి వారములో కార్యము జరుగునని తెలుపవలెను.

**2. ధన ప్రశ్న :**

**నాకు ధనము కలుగునా లేదా ?**

రెండవ గృహముననుసరించి సమాధానము తెలుపవలెను. 1,2,11 శకలములు శుభములైన ధనము కలుగును. అశుభమైన ధనము కలుగదు.

**3. యాత్రా ప్రశ్న :**

**యాత్రకు వెళ్ళుచున్నాను.అక్కడ శుభము జరుగునా? అశుభము జరుగునా?**

మూడవ గృహము ననుసరించి సమాధానము తెలుపవలెను. ఆగృహములో శుభ శకలము పడిన శుభఫలము, అశుభ శకలమైన అశుభ ఫలము కలుగునని తెలుపవలెను. సాబిత్ శకలమైన యాత్ర నుండి వెంటనే తిరిగివచ్చును.

**4. అవస్థా ప్రశ్న :**

**నా పరిస్థితి ముందు ముందు ఏవిధముగా ఉండును ?**

1.2,9 గృహములను విచారించవలెను. శుభదాఖిల్ శకలము వచ్చిన బాగుగా నుండును. ఖారిజ్ శకలము వచ్చిన పరిస్థితి అనుకూలముగా నుండదు.


**5. భ్రాతృ ప్రేమ ప్రశ్న :**

**నా సోదరుడు నాతో ప్రేమగా నుండునా ? లేదా ?**

మూడవ గృహముతో విచారణ చేయవలెను. దీనిలో దాఖిల్ శకలము వచ్చిన సోదరుని ప్రేమ అధికమని, ఖారిజ్ శకలము వచ్చిన ప్రేమలేదని, సావిత్ శకలము వచ్చినఇతరులకు చూపించుటకు ప్రేమభావముతో నుండునని, ముస్కిలీబ్ శకలము వచ్చిన లోకుల భయము వలన ప్రేమను చూపించునను తెలిసికొనవలెను.

**6. స్త్రీ ప్రశ్న :**

**నేను వివాహము చేసికొను స్త్రీ ఎటువంటిది ?**

ఏడవ గృహములోఈ శకలములు  వచ్చిన ప్రతివ్రత ఈ శకలము లు వచ్చిన జగడము లాడునది, వ్యభిచారిణి దు:ఖదాయిని యగును. ఇవికాక మిగిలిన శకలములు వచ్చిన స్త్రీ వ్యభిచారిణి తీయగా పలుకునది యగును.

**7. చోర ప్రశ్న :**

**పోయిన వస్తువు దొరుకునా ? లేదా ?**

ప్రస్తారము నిర్మించిన పదహారవ, ఏడవ శకలములు దాఖిల్ శకలములైన తొందరగా పోయిన వస్తువలు దొరుకునని తెలుపవలెను. ఖారిజ్ శకలము వచ్చిన దొరుకదు. మున్కిలాబ్ శకలమైన ఎక్కడ వస్తువున్నది తెలియును. కాని దొరుకదు. సావిత్ శకలమైన ఆలస్యముగా దొరుకును. అశుభ శకలమైన దొరుకదు.

**8. వృష్టి ప్రశ్న :**

**వర్షము వచ్చునా ? రాదా ?**

5, 16 శకలములు దాఖిల్ యైన అధికవర్షము కురియును. జమాత్ శకలమైన నదులు నిండును. పరహా శకలమైన మబ్బులు అధికముగా నుండును. ఉకలా శకలమైన దట్టమైన మేఘములుండును. వర్షము తక్కువ పడును. ఇజ్జతమ శకలమైన వేడిగాలు వీచును, బయాజ్ శకలమైన మేఘములు కొంచెము గాలి అధికము. తరిఖా శకలమైన మేఘములధిక ధ్వని చేయును. ఖారిజ్ శకలమైన అధికవర్షము కురియును.

**9. పిత్రు ప్రేమ ప్రశ్న :**

**నాతండ్రి నన్ను ప్రేమించునా ?**

నాల్గవ గృహమును విచారించవలెను. శుభదాఖిల్ వచ్చిన అధికప్రేమ, సాబిత్ శకలము వచ్చిన మధ్యమప్రేమ, ఖారిజ్ శకలము వచ్చిన ప్రేమచూపదు, మున్కిలాబ్ వచ్చిన ప్రేమ నటించును కాని ప్రేమ ఉండదు.


**10. యాచనా ప్రేమ ?**

**నేను కోరిన వస్తువు ఇచ్చునా ? లేదా ?**

6వ 10వ శకలములను గుణించి ఒక శకలము నిర్మింవలెను. అది శుభ దాఖిలమైన కోరిన వస్తువు ఇచ్చును. శుభమున్కిలాల్ యైన వెంటనే ఇచ్చును. అశుభ మున్కిలాబ్‌యైన ఇచ్చినది తీసికొనును. శుభ సాబిత్‌యైన ఆలస్యముగా నిచ్చును. శుభ ఖారిజ్‌యైన ఇస్తానని ఇవ్వడు.

**11. పుత్ర, కన్యా ప్రశ్న :**

**కుమారుడా కల్గునా ? కూతురు కల్గునా ?**

ప్రథమ దశమ శకలములను గుణించగా వచ్చిన శకలమును ఆరవ శకలముతో జోడించిన వచ్చు శకలము  వీటిలో ఏదైనయైన సుందరమైన పుత్రుడు జన్మించును.  వీటిలో ఏదైన వచ్చిన

పుత్రిక జన్మించును

**12. గర్భ ప్రశ్న :**

**స్త్రీ గర్భవతియైనదా ? లేదా ?**

ఆరవ గృహమును విచారించవలెను. అది దాఖిల్ సాబిత్ శకలమైన గర్భవతి ఖారిజ్‌యైన గర్భము లేదు. మున్కలీబ్‌యైన గర్భమైనది కాని నిలబడుట కష్టమని గ్రహించవలెను. పదమూడు ఏడు శకలములు దాఖిల్ లేక సాబిత్ శకలములైన గర్భము నిలబడునని, ఖారిజ్ లేక మున్కలీబ్ శకలములైన నిలబడదని తెలిసికొనవలెను.




**13. పశుప్రశ్న :**

**పోయిన నా పశువు దొరకునా ? లేదా ?**

రెండవ గృహము శుభదాఖిలమైన పశువు తొందరగా దొరుకు అశుభ దాఖిలమైన ఆలస్యముగా దొరుకును. ఖారిజ్ శకలమైన పశువు దొరకదు. శుభమున్కలీబ్‌యైన ఖర్చుచేసిన ఆలస్యముగా దొరుకును. శుభ సాబిత్‌యైన ఖర్చుచేసిన తొందరగా దొరుకును.


**14. రోగ ప్రశ్న :**

**రోగము తగ్గునా ? లేదా ?**

ఐదవ ఆరవ గృహములను జోడించి ఒక శకలము చేసిన అది లాహ్యాన్  లేక కబ్జుల్ ఖారిజ్  శకలమైన రోగము తగ్గును. ఒకవేళ  ఈశకలములు వచ్చిన మరణించును  ఈ శకలములు వచ్చిన రోగము కొంత తగ్గును.  ఈ శకలము వచ్చిన రోగము చాల దినముల వరకుండును.

**15. స్త్రీ త్యాగ ప్రశ్న :**

**ఈ స్త్రీని పురుషుడు విడుచునా ? లేదా ?**

ఏడవ గృహము  ఈ ఖారిజ్ శకలములు వచ్చిన ఆస్త్రీని పురుషుడు విడుచును.  ఈ దాఖిల్ శకలము వచ్చిన ఆస్త్రీని వదలడు. మున్కలీబ్ శకలములు వచ్చిన పురుషుడు ఆస్త్రీని అప్పుడప్పుడు వదులును. అప్పుడప్పుడు ఉంచుకొనును.

**16. విజయ ప్రశ్న :**

**యుద్ధములో విజయము కలుగునా ? లేదా ?**

ఎనిమిదవ గృహములో శుభదాఖిల్ లేక మున్కలీబ్ శకలము వచ్చిన విజయము కలుగును. శుభ అశుభ ఖారిజ్ శకలము వచ్చిన శత్రువుకు

విజయము శుభ సాబిత్ శకలము వచ్చిన విజయము కలుగును. అశుభ మున్కలీబ్ అశుభ సాబిత్ అశుభ దాఖిల్ వచ్చిన శత్రువుకు విజయము. 1,2,3,4,9,10,11,13,15 గృహములలో శుభశకలములు అధికరేఖలున్న ప్రశ్నించు వానికి జయము. 5,6,7,8,12, 16 గృహములో శుభశకలములు అధిక రేఖలున్న విజయము కలుగునని తెలుపవలెను.

**17. లాభ ప్రశ్న :**

**నాకు ఏవస్తువు వలన లాభము కలుగును ?**

పాచికలు వేసి ప్రస్తారము చేయవలెను. ద్వితీయ గృహములో కబ్జుల్దాఖిల్ ( ) శకలము వచ్చిన వ్యవసాయము వలన లాభము కలుగును.

కబ్జుల్ఖారిజ్ ( )యైన దొంగతనము, మోసము చేయుట వలన లాభము.

ఫరహా ( ) వచ్చిన జనులను ఆనందపరచుట వలన ప్రయోజనము కలుగును.

ఉకలా ( ) వచ్చిన మోసము చేయుట వలన నాలుగుకాళ్ల జంతువులను నమ్ముట వలన లాభము కలుగును.

అంకీశ్ ( ) వచ్చిన శత్రుత్వము వలన, దంచుట రుబ్బుట వలన లాభము కలుగును.

హుమ్రా ( ) వచ్చిన వార్తాహర జీవనము, భిక్షాటనము, న్యాయము కలిగించుట వలన లాభము కలుగును.

బయాజ్ ( ) వచ్చిన వేడిచేయుట, దేవతలను పూజించుట వలన లాభము కలుగును.

నుస్రుద్దాఖిల్ ( ) వచ్చిన విద్యాభ్యాసము వలన లాభము కలుగును.

అతవేఖారిజ్ ( ) వచ్చిన వ్యవసాయపు పని, దళారిపని. దుకాణము నడుపుట వలన లాభము కలుగును.

నకీ ( ) వచ్చిన బట్టలు అమ్మటము జ్యోతిషము, చదువు, వ్యాపారము వలన లాభము కలుగును.

అతవేదాఖిల్ ( ) వచ్చిన తోటలు, వ్యవసాయము పనిచేయుట వలన లాభము కలుగును.

ఇజ్జతమా ( ) వచ్చిన గానము చేయుట, చదువు చెప్పుట వలన లాభము కలుగును.

తరీఖా ( ) శకలము వచ్చిన చాకలిపని, కోవ అమ్ముట, గూఢచర్యపుపని వలన లాభము కలుగును.

### 18. దూత ప్రశ్న :

**నేను పంపిన వ్యక్తి ఆ స్థలమునకు చేరినాడా ? లేదా ?**

ప్రస్తారము నిర్మించి మొదటి గృహమును చూడవలెను. శుభ దాఖిల్ వచ్చిన వెళ్ళలేదు, శుభసాబిత్ వచ్చిన మధ్యలోనే ఉన్నాడు. అశుభ ఖారిజ్ వచ్చిన కష్టముతోవెళ్ళెను. అశుభ సాబిత్ లేక మున్కలీబ్ వచ్చిన పంపి వ్యక్తి మరణించెనని తెలుపవలెను.

### 19. స్త్రీ ప్రశ్న

**జగడమాడి వెళ్ళిన స్త్రీ ఏదిశకు వెళ్లినది ?**

ప్రస్తారము నిర్మించి ఖారిజ్ శకలము వచ్చిన పూర్వదిశకు వెళ్ళినదని తెలుపవలెను.

ఫరహా, ఇజ్జితమా, అతవేదాఖిల్, హుమరా, శకలములు వచ్చిన పశ్చిమ దిశకు; నుస్రుద్దాఖిల్, తరిఖా, బయాజ్, అంకీశ్ వచ్చిన ఉత్తరదిశకు; జమాత్, కబ్జుద్దాఖిల్, నకీ, ఉకలా వచ్చిన దక్షిణ దిశకు వెళ్ళినదని తెలుపవలెను.

### 20. వస్తు ప్రశ్న :

**నావస్తువు పోయినది అది దొరుకునా ? లేదా ?**

ప్రస్తారమును నిర్మించి పన్నెండవ గృహమును చూడవలెను. శుభదాఖిల్. నుస్రుద్దాఖిల్, అతవేదాఖిల్, అంకీశ్ శకలము వచ్చిన గృహములో పోయినదని తెలుపవలెను.

నకీ, అతవేఖారిజ్, నుస్రుత్కారిజ్, లహ్యాన్ వచ్చిన దారిలో పోయినదని తెలుపవలెను.

జమాత్, హుమరా, బయాజ్, ఇజ్జతమా వచ్చిన భూమిలో దాచబడినదని తెలుపవలెను.

ఫరహా, కబ్జుల్‌ఖారిజ్. తరీఖా, ఉకలా శకలములు వచ్చిన జాగ్రత్త లేకుండుట వలన దారిలో పోయినదని తెలుపవలెను.

సాబిత్ శకలము వచ్చిన మిత్రలగ్నములో పోయినదని తెలుపవలెను. మున్కలీబ్ వచ్చిన దారిలోపోయినదని తెలుపవలెను.

### 21. పరదేశములో లాభాలాభ ప్రశ్న :

**పరదేశము వెళ్ళిన లాభమున్నదా ? లేదా ?**

ప్రస్తారము నిర్మించి తొమ్మిదవ గృహమును చూడవలెను.

ఖబ్జుద్దాఖిల్ ( [illegible] ) నుస్రుద్దాఖిల్ ( [illegible] ) అతవేదాఖిల్ ( [illegible] ) వచ్చిన పరదేశము వెళ్ళి సంతోషముతో తిరిగి రావచ్చును.


నుస్రుత్‌ఖారిజ్, తరిఖా, ఫరహా వచ్చిన పరదేశములో మిత్రుడు దొరుకుట వలన కొంత లాభము కలుగును.

లహ్యాన్(–) శకలము వచ్చిన ప్రయాణము చేసిన ప్రాణమునకు హాని కలుగును. జమాత్, ఇంజితమ వచ్చిన వెళ్ళరాదు. కార్యము సఫలము కాదు. హుమరా వచ్చిన మార్గములో ప్రమాదము, శరీరమునుకష్టము కలుగును. ఇతర శకలములు వచ్చిన వాటి స్వభావము చూచి ఫలమును తెలుపవలెను.


**22. గమన ప్రశ్న :**

**నేను ఏదిశలో వెళ్ళిన మంచిది ?**

ప్రస్తారమును నిర్మించి తొమ్మిదవ గృహమును చూడవలెను.

(  ) శకలములు వచ్చిన దక్షిణ దిశకు వెళ్ళిన మంచిది.

(  ) శకలములు వచ్చిన పశ్చిమ దిశకు వెళ్ళిన మంచిది.

(  ) శకలములు వచ్చిన ఉత్తర దిశకు వెళ్ళిన మంచిది.

మిగిలిన శకలములు వచ్చిన పూర్వ దిశకు వెళ్ళిన మంచిది.

**23. ముష్టి ప్రశ్న :**

**నాచేతిలో ఉన్న వస్తువు ఏరంగు కలిగినది ?**

ప్రస్తారమును నిర్మించి మొదటి గృహమును చూడవలెను.

 వచ్చిన తెల్లనిరంగని తెలుపవలెను.

 వచ్చిన పసుపు రంగని తెలుపవలెను.

 వచ్చిన సాదా రంగని తెలుపవలెను.

 వచ్చిన తెల్లనిరంగని తెలుపవలెను.

 వచ్చిన పసుపు రంగని తెలుపవలెను.

 వచ్చిన ఎరుపు రంగని తెలుపవలెను.

 వచ్చిన సిరా రంగని తెలుపవలెను.

లహ్యాన్, హూమరా శకలము వచ్చిన పసుపు తెలుపు రంగు కలిగినది తీయనిది విలువైనది వస్తువని తెలుపవలెను.

 వచ్చిన ఖాఖీ రంగు తీయనిది

 వచ్చిన తెల్లనిది, పులుపుది.

|||| వచ్చిన రంగుల మిశ్రమము ఎండినది.

0||0 వచ్చిన నల్లనిరంగు చేదు కలిగినది.

|||0 వచ్చిన సిరారంగు విలువైనది.

0|0| వచ్చిన తెలుపు లేక పచ్చనిది.

||0| బయాజ్ శకలము వచ్చిన తెల్లనిది సుగంధయుక్త మైనది.

00|| వచ్చిన ఎరుపురంగుది.

0|00 వచ్చినతెలుపు లేక ఎరుపు తినేవస్తువు.

|0|| వచ్చిన పసుపు తెలుపు రంగుది తీయనిది. విలువైది.

0000 వచ్చిననీలిరంగు వస్తువు.

**24. నష్టవస్తులాభాలాభ ప్రశ్న :**

**పోయినవస్తువు దొరుకునా ? లేదా ?**

ప్రస్తారమును నిర్మించి లద్నాలుగవ గృహమును చూడవలెను.

కబ్జుల్ఖారిజ్, అతవేఖారిజ్, లహ్యాన్ వచ్చిన వస్తువు దొరుకదు.

పరహా తరిఖా లేక శుభదాఖిల్ వచ్చిన వస్తువు రొరుకును.

మున్కలీబ్ వచ్చిన దొరుకదు.

**25. ఋణ ప్రశ్న :**

**నాకు అముక వ్యక్తి వలన ఋణము దొరుకునా ? లేదా ?**

ప్రస్తారమును నిర్మించి ప్రశ్నకర్తకి 1 – 2, ఋణమునిచ్చువానికి ప్రస్తారము నిర్మించి 7, 8 గృహములను చూడవలెను. వీటి శుభాశుభములను విచారించి ప్రస్తారపు ఆరవ గృహమును చూడవలెను.

ఏడవ గృహములో దక్షిణదిశ లేక పృధ్వీ తత్వశకలమైన పిడికిలిలో రాయి, మణి, ముత్యము, పగడము, మున్నగు వస్తువులున్నవని తెలుపవలెను.

ఈ విధముగా పాచికల సహాయముతో ప్రస్తారమును నిర్మించి పృచ్ఛకుడు అడిగిన వివిధ ప్రశ్నలకు రమలజ్ఞుడు సమాధానము తెలుపవచ్చును. పృచ్ఛకుడు భక్తిభావముతో నమ్మకముతో ప్రశ్నను వేయవలెను. రమలజ్ఞుడు నియమనిష్టలు కలిగి ప్రసన్నమైన మనసుతో పృచ్ఛకుని ప్రశ్నకు సరైన సమాధానము తెలుపవలెను.

# 8. వృత్తాకార రేఖా ప్రకరణము


**పాచికలు లేకుండ ప్రస్తారము నిర్మించు విధానము :**

పాచికలు అన్ని ప్రశ్నలకు సమాధానమును తెలుపుటకు ప్రధానమైన ఉపకరణములు. అవి లేకుండ ప్రస్తారము నిర్మించి ప్రశ్నలకు సమాధానము తెలుపవచ్చును. రమలజ్ఞుడు శ్వాసను ఆపి ఒకవృత్తాకార రేఖను ( వృత్తమును) ఒక కాగితముపై లిఖించవలెను. ఆవృత్తముపై కిరణములవలె రేఖల సముదాయమును లిఖించవలెను. తర్వాత రేఖల యోగముతో సమానమైన సంఖ్యను తీసికొని శకునపంక్తి క్రమములో వచ్చిన శకలమును మొదట స్థాపన చేయవలెను.

శకునపంక్తి క్రమములో వచ్చిన ఏడవ శకలమును ప్రస్తార రెండవ గృహములో లిఖించవలెను. ఇదేవిధముగా దానినుండి ఏడవ శకలమును మూడవ గృహములో దీనికి ఏడవ శకలమును నాల్గవ గృహములో లిఖించవలెను. ఈ విధముగా నాలుగు శకలములను నిర్మించవలెను. వీటికి పూర్వము తెల్పిన విధముగా ప్రస్తారమును నిర్మించి ఫలితములను తెలుపవలెను.

పూర్వోక్తరీతిలో లిఖించి రేఖలు పదహారుకన్నా ఏక్కువైన పదహారుచే భాగించి వచ్చిన శేషమునకు సమానమైన సంఖ్యతో పూర్వోక్తరీతిలో ప్రస్తారమును నిర్మించవలెను.


**ఉదాహరణము :-**



ప్రశ్నకర్త ప్రశ్నించిన తర్వాత వృత్తములో రేఖలను లిఖించిన వాటిని లెక్కించిన పద్దెనిమిది వచ్చినవి. పదహారుచే భాగించిన రెండు శేషము వచ్చినది.

శకునపంక్తి క్రమములో రెండవ శకలము మొదటి గృహమైనది. దానికి ఏడవ శకలము రెండవ గృహమైనది. దానికి ఏడవ శకలము మూడవ గృహమైనది. దానికి ఏడవ శకలము ≡ నాల్గవగృహమైనది.

ఈ నాల్గింటిని ప్రస్తారము చేసిన ఈ క్రింది విధముగా వచ్చును.




రమల శాస్త్రజ్ఞుడు ప్రశ్నకు ఉత్తరమును తెలుపుటకు మొదట ప్రస్తారమును నిర్మించి తర్వాత దానినాధారము చేసికొని ఇన్కిలాబ్ నిర్మించవలెను. దీని సహాయముతో ప్రశ్నకు సమాధానము తెలుపవలెను.

## 9. రమల షోడశీ ప్రకరణము

లహ్యానాది పదహారు శకలముల సహాయముతో ముందు తెలుపబోవు పదహారు ప్రశ్నలకు సమాధానము దొరుకును. రమల శాస్త్రములో ఈ శకలము లను అనేకవిధముగా ప్రయోజనము ననుసరించి లిఖించుట జరుగును.

ప్రశ్నించుటకు వచ్చిన పృచ్ఛకుని ఇష్టదైవమును తలంచి శ్వాస బంధించి పలక లేక కాగితముపై నాలుగు వరుసలలో సున్నలను లిఖించమని తెలుప వలెను.తర్వాత ఆసున్నలను లెక్కించవలెను. ఈ సున్నలను తొమ్మిదికన్న ఎక్కువ ఉన్న తొమ్మిదితో భాగించగా వచ్చిన శేషసంఖ్యను గ్రహించవలెను. నాలుగు పంక్తులలో సున్నలసంఖ్య సమముగా నున్నదో విషయముగా నున్నదో చూడవలెను. సున్నలసంఖ్య 1,3,5,7,9 ఉన్న వాటిని వేరుగా (0) చిహ్నాముతో వ్రాయవలెను. సరిసంఖ్యలున్న అనగా 2,4,6,8 ఉన్నవాటికి రేఖ (–) చిహ్నామును లిఖించవలెను.నాలుగు పంక్తులలో సున్నలు రేఖలు వచ్చిన వాటిపై నుండి క్రిందికి వ్రాసిన ఒక శకలము తయారగును.

శకలము నిర్మించిన తర్వాత ప్రశ్నావళి చక్రములో ఇచ్చిన అభీష్ట ప్రశ్నను చూడవలెను. ఆప్రశ్నకు కుడి ప్రక్కన వచ్చిన శకలమునకు క్రింద ప్రశ్నకోష్టకము శకలము ఎక్కడ సమాప్తమైనదో ఏస్వరవర్ణము లిఖింపబడినదో చూడవలెను. ఉత్తరమాలలో ఆస్వర వర్ణమునకు క్రింద ఎడమవైపున ఉన్నశకలమునకు పార్శ్వములోప్రశ్నకు ఉత్తరముండును.దానినిచూచి సమాధానము తెలుపవలెను.

ప్రశ్నావళి చక్రములో పైవైపుకి పదహారు శకలములు క్రమముగా వ్రాయబడినవి. వాటి స్వరూపము కూడ ఇవ్వబడినవి. ఎడమవైపున పదహారు ప్రశ్నలు వ్రాయబడినవి. ఈ ప్రశ్నలలో క్రింది ఇవ్వబడిన ప్రక్రియద్వారా సమాధానము లభించును.

పృచ్ఛకుడు మొదట పేపరు లేక పలక నాలుగు వరుసలలో సున్నలను లిఖించవలెను.

ప్రత్యేక పంక్తిలో సున్నలను గణించి విషమసంఖ్యకు సున్న (0) సమసంఖ్యకు రేఖ (–) చిహ్నామును పైనుండు క్రిందికి రచించిన శకల నిర్మాణమగును.

ప్రశ్నావళి చక్రములో ప్రశ్నకు పైభాగమున లిఖించిన శకలముతో కలిపి చూడవలెను. లోపల ఉన్న పదహారు స్వరములలో ఏస్వరమునకు ప్రశ్నరేఖలు

కలియునో ఆ స్వరవర్ణమును లిఖించవలెను. ఉత్తరమాలలో ఆ స్వరమునకు ఎదురుగా నున్న సమాధానము దొరుకును, దాని సహాయముతో పృచ్ఛకుడు అడిగిన ప్రశ్నకు సమాధానము తెలుపవలెను.

**ఉదాహరణము :**

ఉదాహరణకు పృచ్ఛకుడు ఐదవప్రశ్నయైన ప్రవాసి గృహమునకు వచ్చునా లేదా? అని అడిగిన రమలజ్ఞుడు అతనికి నాలుగు పంక్తులలో సున్నలు వ్రాయ మని తెలుపవలెను. అప్పుడు పృచ్ఛకుడు ఈ క్రింది విధముగా వ్రాసిన

| | | | |
|---|---|---|---|
| ప్రథమపంక్తి – | 0 0 0 0 0 0 0 0 0 0 0 | – | 11 |
| ద్వితీయ పంక్తి – | 0 0 0 0 0 0 0 | – | 7 |
| తృతీయ పంక్తి – | 0 0 0 0 0 0 0 0 0 | – | 9 |
| చతుర్ధ పంక్తి – | 0 0 0 0 0 0 0 0 | – | 8 |

మొదటి సంఖ్యను 9చే భాగించిన శేషము రెండు వచ్చినది. ఇది సమసంఖ్య – గుర్తు –

రెండవ సంఖ్య 7 వచ్చినది ఇది విషమ సంఖ్య – గుర్తు 0

మూడవ సంఖ్య 9 వచ్చినది. ఇది విషమ సంఖ్య – గుర్తు 0

నాల్గవ సంఖ్య 9 వచ్చినది. ఇది సమ సంఖ్య – గుర్తు –

ఈ గుర్తులను ఒకదాని క్రింద ఒకటి వ్రాసిన ( – 0 0 – ) ఇజ్జతమ శకలము వచ్చినది.

ఇప్పుడు ప్రశ్నావళిలో ఐదవ ప్రశ్నకు కుడివైపున ఇజ్జతమ శకలము క్రిందివైపున చూచిన ఋూ అక్షరము లిఖించబడినది. ముందు ఇవ్వబడిన ఉత్తరమాలలో ఋూ అక్షరమునకు క్రింద వ్రాయబడిన ఇజ్జితమ శకలమునకు ప్రక్కన "ప్రవాసి ఆకస్మికకార్యము వలన తొందరగా తిరిగిరాడు." అని సమాధానమున్నది. దానిని రమలజ్ఞుడు తెలుపవలెను.

## రమల షోడశప్రశ్న చక్రము

| షోడశ శకలముల క్రమము | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| శకలముల నామము | లహ్యాన్ | కబ్జుద్దాఖిల్ | కబ్జుల్ఖారిజ్ | జమాత్ | ఫరహా | ఉకలా | అంకీశ్ | హుమరా | బయాజ్ | నుస్రుల్ఖారిజ్ | నుస్రుద్దాఖిల్ | ఖారిజ్ | నకీ | అతవేదాఖిల్ | ఇజ్జతమా | తరీఖా |
| షోడశ ప్రశ్నలు / స్వరూపము | 1100 | 0101 | 0101 | 1111 | 0010 | 0110 | 1110 | 1011 | 1100 | 0011 | 1100 | 0001 | 0100 | 1000 | 1001 | 0000 |
| 1. నేను తలంచిన కార్యము జరుగునా లేదా? | ఆ | అ | ఇ | ఈ | ఉ | ఊ | ఋ | ఋ | ఌ | ౡ | ఏ | ఐ | ఓ | ఔ | అం | అః |
| 2. నాకు కార్యత్వములో సఫలత్వము కలుగునా లేదా? | ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఋ | ౠ | ఌ | ౡ | ఏ | ఐ | ఓ | ఔ | అం | అః | అ |
| 3. వివాదములేక ఎంపికలో జయమా లేక పరాజయమా? | ఇ | ఈ | ఉ | ఊ | ఋ | ౠ | ఌ | ౡ | ఏ | ఐ | ఓ | ఔ | అం | అః | అ | ఆ |
| 4. నేనెప్పుడు దూరదేశములో ఉండవలెనా? | ఈ | ఉ | ఊ | ఋ | ౠ | ఌ | ౡ | ఏ | ఐ | ఓ | ఔ | అం | అః | అ | ఆ | ఇ |
| 5. బయటకు వెళ్ళినవాడు ఇంటికి వచ్చునా లేదా? | ఉ | ఊ | ఋ | ౠ | ఌ | ౡ | ఏ | ఐ | ఓ | ఔ | అం | అః | అ | ఆ | ఇ | ఈ |
| 6. దొంగిలించిన సొమ్ము దొరుకునా లేదా? | ఊ | ఋ | ౠ | ఌ | ౡ | ఏ | ఐ | ఓ | ఔ | అం | అః | అ | ఆ | ఇ | ఈ | ఉ |
| 7. ఆముక మిత్రుడు మంచివాడా ? మోసగాడ | ఋ | ౠ | ఌ | ౡ | ఏ | ఐ | ఓ | ఔ | అం | అః | అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ |
| 8. యాత్ర జరుగునా లేదా? | ౠ | ఌ | ౡ | ఏ | ఐ | ఓ | ఔ | అం | అః | అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఋ |
| 9. ఆముక వ్యక్తి నన్ను గౌరవించునా లేదా? | ఌ | ౡ | ఏ | ఐ | ఓ | ఔ | అం | అః | అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఋ | ౠ |
| 10. వివాహము జరుగునా లేదా? | ఌ | ఏ | ఐ | ఓ | ఔ | అం | అః | అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఋ | ౠ | ఌ |
| 11. పత్ని లేక పతి ఏవిధముగా దొరుకును? | ఏ | ఐ | ఓ | ఔ | అం | అః | అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఋ | ౠ | ఌ | ౡ |
| 12. గర్భిణికి పుత్రుడా లేక పుత్రిక కలుగునా? | ఐ | ఓ | ఔ | అం | అః | అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఋ | ౠ | ఌ | ౡ | ఏ |
| 13. రోగి రోజముక్తుడగునా లేదా? | ఓ | ఔ | అం | అః | అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఋ | ౠ | ఌ | ౡ | ఏ | ఐ |
| 14. బంధమునుండి ముక్తి కలుగునా లేదా? | ఔ | అం | అః | అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఋ | ౠ | ఌ | ౡ | ఏ | ఐ | ఓ |
| 15. ఈ రోజు నాకు ఏవిధముగా గడుచును | అం | అః | అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఋ | ౠ | ఌ | ౡ | ఏ | ఐ | ఓ | ఔ |
| 16. నా స్వప్న ఫలము ఏవిధముగా నుండును? | అః | అ | ఆ | ఇ | ఈ | ఉ | ఊ | ఋ | ౠ | ఌ | ౡ | ఏ | ఐ | ఓ | ఔ | అం |

## స్వర వర్ణము ' అ ' కు ఉత్తరము

| సంఖ్య | శకల నామము | స్వరూపము | ప్రశ్నకు ఉత్తరము |
|---|---|---|---|
| 1 | తరీఖా | OOOO | మీకోరిక వెండనే తీరును |
| 2 | కబ్జుల్దా ఖిల్ | OIOI | కార్యములో కష్టము పశ్చాత్తాపము కలుగును. |
| 3 | నకీ | OOIO | ఈవేళ నీవు చెయు కార్యములు జాగ్రత్తగా చేయవలెను. లేని యెడల కష్టము కలుగును. |
| 4 | ఇజ్జతమా | IOOI | బంధనములోనున్న వ్యక్తికి మృత్యువు లేక కష్టము కలుగును పరిజనులకు కూడ కష్టము కలుగును. |
| 5 | అంకీశ్ | OIII | ఈ సమయములో రోగి బాగగును. కాని రెండవసారి మాత్రము రోగము నుండి రక్షింపబడుట కష్టము. |
| 6 | బయాజ్ | OOII | మీకు సుందరమైన కన్య లభించును. కాని ఆమె రోగము కష్టముతో పీడింపబడును. |
| 7 | అతవేదా ఖిల్ | OOOI | మీకు ధర్మాత్ముడైన భర్త దొరుకును. |
| 8 | నుస్రుద్దా ఖిల్ | OOII | మీకుఈ వివాహము వలన శుభము కలుగదు. ఈప్రేమలో పడవద్దు,కొన్ని దినములలో ఈమె మిమ్మల్ని వదిలిపెట్టును |
| 9 | నుస్రుత్ ఖారిజ్ | IIOO | ఈమె/ ఇతనిని ప్రేమించవద్దు, సరైన ప్రేమికుడు కాదు. |
| 10 | అతవే ఖారిజ్ | IOOO | యాత్ర చేయవద్దు. ఈ యాత్ర వలన మీకు లాభముండదు. |
| 11 | హుమరా | IIOI | మీ మధ్య నిజమైన ప్రేమ ఉన్నది. |
| 12 | ఉకలా | OIIO | పోయిన వస్తువు దొరకదు. |
| 13 | లహ్యాన్ | IIIO | ప్రవాసి (విధేశములలో నున్నవాడు) వెంటనే తిరిగి వచ్చును. |
| 14 | పరహా | OIOO | మీరు అక్కడే ఉండండి. ఎక్కడికి వెళ్ళవద్దు. |
| 15 | కబ్జుల్ఖా రిజ్ | IOIO | ఈ వివాదములో మీకు పెద్దల సహాయము దొరుకును. |
| 16 | జమాత్ | IIII | మీకు భాగ్యము సక్రమముగా లేదు.? పురుషార్థము కొరకు భగవంతుని ప్రార్థించుడు. |

స్వర వర్ణము ' ఆ ' కు ఉత్తరము

| సంఖ్య | శకల నామము | స్వరూపము | ప్రశ్నకు ఉత్తరము |
|---|---|---|---|
| 1 | తరీఖా | OOOO | ఇతరులు ఈర్ష్యపడునంత భాగ్యము మీకు కలుగును. |
| 2 | కబ్జుల్దా ఖిల్ | OIOI | మీ కోరిక తీరదు. దానిని వదలిపెట్టడం మంచిది. |
| 3 | నకీ | OIOO | ఇతర వ్యక్తి దయ సహకారము మీకు దొరుకును. |
| 4 | ఇజ్జతమా | IOOI | అతడు శత్రువు మిమ్మల్ని మోసగించును. |
| 5 | అంకీశ్ | OIII | బంధనములో పడిన వ్యక్తి అతి కష్టము మీద బయటికి వచ్చును. |
| 6 | బయాజ్ | OOII | రోగియైన వ్యక్తి జీవించలేదు. |
| 7 | అతవేదా ఖిల్ | OOOI | అతనికి విద్వాంసుడు బుద్ధిమంతుడైన పుత్రుడు కలుగును. |
| 8 | నుస్రుద్దా ఖిల్ | OOII | మీ మిత్రుడు ధనవంతుడగును. |
| 9 | నుస్రుత్ ఖారిజ్ | IIOO | ఈ వివాహము మీకు సౌభాగ్యము కలిగించును. |
| 10 | అతవే ఖారిజ్ | IOOO | ఈ ప్రేమ కపటము లేనిది. |
| 11 | హుమరా | IIOI | ఈశ్వరుని దయ వలన మీరు సురక్షితముగా నుందురు. ఉన్నతిని పొందెదరు. |
| 12 | ఉకలా | OIIO | ఆ మిత్రుడు గాలిమాటలు చెప్పేవాడు. మిమ్మల్ని మోసగించును. |
| 13 | లహ్యాన్ | IIIO | ఆకస్మికముగా మీకు సంపత్తి కలుగును. |
| 14 | పరహా | OIOO | ఈ సమయములో అతను ఇంటికి వచ్చే అవకాశము లేదు |
| 15 | కబ్జుల్ఖా రిజ్ | IOIO | మీరు వేరే చోటుకి వెళ్ళవలెను. దానికి సిద్ధముగా ఉండండి. |
| 16 | జమాత్ | IIII | ప్రమాదము లేకుండ జాగ్రత్తగా పని చేయండి. లాభమునకు ఆశపడవద్దు. |

## స్వర వర్ణము ‘ ఇ ’ కు ఉత్తరము

| సంఖ్య | శకల నామము | స్వరూపము | ప్రశ్నకు ఉత్తరము |
|---|---|---|---|
| 1 | తరీఖా | OOOO | ఈశ్వరుని కృపవలన మీకు అధిలాభము కలుగును. |
| 2 | కబ్జుల్దాఖిల్ | OIOI | మీ భాగ్యము బలహీనముగానున్నది. ఈశ్వరుని ప్రార్థించుడు. |
| 3 | నకీ | OIOO | మీ కోరిక స్వార్థరహితమైన తప్పక తీరును. |
| 4 | ఇజ్జతమా | IOOI | మైత్రి బలమైనదగును. |
| 5 | అంకీశ్ | OIII | ఈ రోజు మీకు కష్టము కలుగును. జాగ్రత్తగా నుండ వలెను. |
| 6 | బయాజ్ | IOII | బంధింపబడిన వ్యక్తి కష్టముతో బయటకు వచ్చును. |
| 7 | అతవేదాఖిల్ | OOOI | రోగి రోగము దూరమగును. |
| 8 | నుస్రుద్దాఖిల్ | OOII | అతనికి కన్య లభించును. కాని ఆమెకు అధిక సేవ చేయవలెను. |
| 9 | నుస్రుత్ ఖారిజ్ | IIOO | ఈ వ్యక్తి అధిక ధనవంతుడు కాదు. అధిక నిర్ధనుడు కాదు. |
| 10 | అతవే ఖారిజ్ | IOOO | ఈ వివాహము చేసికోవద్దు. పశ్చాత్తాపముతో బాధ పడవలసి వచ్చును. |
| 11 | హుమరా | IIOI | ఈ ప్రేమను వదిలిపెట్టండి. ఇది మీకు హాని కలిగించును. |
| 12 | ఉకలా | OIIO | మీరుయాత్ర చేయవద్దు. మీ యాత్ర వలన లాభముండదు. |
| 13 | లహ్యాన్ | IIIO | ఈ స్నేహము నిజమైనది. పవిత్రమైనది. విశ్వసించ వచ్చును. |
| 14 | పరహా | OOIO | ఇప్పుడు నీకు అవన్ని దొరకవు. ఆశను వదలిపెట్టు. |
| 15 | కబ్జుల్ఖారిజ్ | IOIO | ఆ ప్రవాసి అస్వస్థత వలన తిరిగి రాలేదు. |
| 16 | జమాత్ | IIII | మీరి ఇక్కడే ఉండండి. ఎక్కడకు వెళ్ళవద్దు. |

స్వర వర్ణము ' ఈ ' కు ఉత్తరము

| సంఖ్య | శకల నామము | స్వరూపము | ప్రశ్నకు ఉత్తరము |
|---|---|---|---|
| 1 | తరీఖా | OOOO | మీకు ఇతర దేశములలో సమృద్ధిగా ధనము లభించును. |
| 2 | కబ్జుల్దాఖిల్ | OIOI | మీరు భయము లేకుండ వెళ్ళండి. దీని వలన మీకు రెట్టింపు లాభము వచ్చును. |
| 3 | నకీ | OOIO | ఈశ్వరుని దయవలన మీకు మంచిరోజులు వచ్చును. |
| 4 | ఇజ్జతమా | IOOI | ఈ కోరికను వదలిపెట్టు. లేకున్న కష్టపడవలసి వచ్చును. |
| 5 | అంకీశ్ | OIII | మీకోరిక ఆలస్యముగా నెరవేరును. |
| 6 | బయాజ్ | IOII | మీరు ఈవేళ మీకు నచ్చిన పనిని వదిలిపెట్టండి. |
| 7 | అతవేదాఖిల్ | OOOI | బంధింపబడిన వ్యక్తి బయటికి వచ్చును. |
| 8 | నుస్రుద్దాఖిల్ | OOII | రోగి రోగము చిరకాలములో తగ్గు యోగమున్నది. |
| 9 | నుస్రుత్ ఖారిజ్ | IIOO | అతనికి సుందరమైన పుత్రుడు కలుగును. |
| 10 | అతవే ఖారిజ్ | IOOO | ఇతడు బలహీనుడైనను మనసు మంచిది. |
| 11 | హుమరా | IIOI | నీవు వివాహము చేసికొను వ్యక్తి ద్వారా సుఖము ప్రాప్తించును. |
| 12 | ఉకలా | OIIO | నీవు స్నేహము చేయుచున్న వ్యక్తి వెనుకనుండి నిన్ను నిందించుచుండును. |
| 13 | లహ్యాన్ | IIIO | యాత్రలో జాగ్రత్తగానున్న ఫలితము కలుగును. |
| 14 | పరహా | OIOO | అతను మాట్లాడు మాటలు పైపై మాటలు మాత్రమే. మనసులో కపటముండును. |
| 15 | కబ్జుల్ఖారిజ్ | IOIO | పోయిన ధనము కష్టముతో కొంత ధనము ఖర్చు చేసిన దొరుకును. |
| 16 | జమాత్ | IIII | నీవు వేరే ప్రదేశమునకు వెళ్ళుట మంచిదికాదు. ఇక్కడే ఉండి పనిచేయుము. |

## స్వర వర్ణము ‘ ఈ ’ కు ఉత్తరము

| సంఖ్య | శకల నామము | స్వరూపము | ప్రశ్నకు ఉత్తరము |
|---|---|---|---|
| 1 | తరీఖా | OOOO | మీకు ఇతర దేశములో సమృద్ధిగా ధనము లభించును |
| 2 | కబ్జుల్దాఖిల్ | OIOI | మీరు భయము లేకుండ వెళ్ళండి. దీని వలన మీకు రెట్టింపు లాభము వచ్చును. |
| 3 | నకీ | OOIO | ఈశ్వరుని దయవలన మీకు మంచిరోజులు వచ్చును. |
| 4 | ఇజ్జతమా | IOOI | ఈ కోరికను వదలిపెట్టు. లేకున్న కష్టపడవలసి వచ్చును. |
| 5 | అంకీశ్ | OIII | మీకోరిక ఆలస్యముగా నెరవేరును. |
| 6 | బయాజ్ | IOII | మీరు ఈవేళ మీకు నచ్చిన పనిని వదిలిపెట్టండి. |
| 7 | అతవేదాఖిల్ | OOOI | బంధింపబడిన వ్యక్తి బయటికి వచ్చును. |
| 8 | నుస్రుద్దాఖిల్ | OOII | రోగి రోగము చిరకాలములో తగ్గు యోగమున్నది. |
| 9 | నుస్రుత్ ఖారిజ్ | IIOO | అతనికి సుందరమైన పుత్రుడు కలుగును. |
| 10 | అతవే ఖారిజ్ | IOOO | ఇతడు బలహీనుడైనను మనసు మంచిది. |
| 11 | హుమరా | IIOI | నీవు వివాహము చేసికొను వ్యక్తి ద్వారా సుఖము ప్రాప్తించును. |
| 12 | ఉకలా | OIIO | నీవు స్నేహము చేయుచున్న వ్యక్తి వెనుకనుండి నిన్ను నిందించుచుండును. |
| 13 | లహ్యాన్ | IIIO | యాత్రలో జాగ్రత్తగానున్న ఫలితము కలుగును. |
| 14 | పరహా | OIOO | అతను మాట్లాడు మాటలు పైపై మాటలు మాత్రమే. మనసులో కపటముండును. |
| 15 | కబ్జుల్ఖారిజ | IOIO | కొంత ధనము ఖర్చు చేసిన కష్టముతో పోయిన ధనము దొరుకును. |
| 16 | జమాత్ | IIII | నీవు వేరే ప్రదేశమునకు వెళ్ళుట మంచిదికాదు. ఇక్కడే ఉండి పనిచేయుము. |

స్వర వర్ణము ' ఉ ' కు ఉత్తరము

| సంఖ్య | శకల నామము | స్వరూపము | ప్రశ్నకు ఉత్తరము |
|---|---|---|---|
| 1 | తరీఖా | OOOO | మీరు కోరుకున్నట్లు ప్రవాసి తొందరగా తిరిగిరాడు. |
| 2 | కబ్జుల్దా ఖిల్ | IOIO | మీమిత్రులతో కలిసి ఉండండి. మీరు మంచి పనిచేయుట లో సఫలీకృతులగుదురు. |
| 3 | నకీ | OIOO | మీరు వెదుకుతున్న వ్యక్తి దొరుకును. |
| 4 | ఇజ్జతమా | IOOI | ఈ కార్యము పూర్ణమగు అదృష్టము మీకులేదు. అందువలన భగవంతుని ప్రార్థించుచు ప్రయత్నము చేయండి. |
| 5 | అంకీశ్ | IIIO | మీకోరిక ఆలస్యముగా నెరవేరును. |
| 6 | బయాజ్ | IIOI | మీ కోరిక మీమిత్రుని సహాయోగము వలన నెరవేరును. |
| 7 | అతవేదా ఖిల్ | IOOO | ఒకవ్యక్తి మీతో అధిక శత్రుత్వముతో నున్నప్పుడు అతనితో జాగ్రత్తగా ఉండండి. |
| 8 | నుస్రుద్దా ఖిల్ | IIOO | బంధింపబడిన వ్యక్తి బయటికి రావడము కష్టము |
| 9 | నుస్రుత్ ఖారిజ్ | OOII | రోగి తొందరగా ఆరోగ్యమును పొందును. ఏమి భయపడవలసిన పనిలేదు. |
| 10 | అతవే ఖారిజ్ | OOOI | గర్భిణికి కన్య కలుగును. భాగ్యశాలి యగును. |
| 11 | హుమరా | IOII | మీ మిత్రుడు మానసిక రూపములో అస్వస్థుడగును. దాని వలన మీకు హాని కలుగును. |
| 12 | ఉకలా | OIIO | వివాహమునకు అధికముగా ఖర్చుగును. మీశక్తి నశించును. జాగ్రత్తగా నుండుడు. |
| 13 | లహ్యాన్ | OIII | మీపై అతనికున్న ప్రేమ కపటమైనది. నిజమైనదికాదు. |
| 14 | పరహా | OIOO | మీరు మీయాత్రను ఆపండి. లేని యెడల మీకు అధిక శ్రమ కలుగును. |
| 15 | కబ్జుల్ఖా రిజ్ | OIOI | ఆవ్యక్తి చాలామంచివాడు, కాని ఆత్మాభిమానమున కధిక ప్రాధాన్య మిచ్చును. |
| 16 | జమాత్ | IIII | దొంగతనము వలన పోయిన ధనము తిరిగిరాదు. |

## స్వర వర్ణము ' ఊ ' కు ఉత్తరము

| సంఖ్య | శకల నామము | స్వరూపము | ప్రశ్నకు ఉత్తరము |
|---|---|---|---|
| 1 | తరీఖా | OOOO | అధికముగా కష్టపడిన మీ వస్తువు మీకు దొరుకును. |
| 2 | కబ్జుల్దాఖిల్ | OIOI | ప్రవాసి తిరిగి వచ్చుటకసమర్థడగును. |
| 3 | నకీ | OOIO | మీరు మీరున్న స్థలమును వదిలి ఇతర దేశమునకు వెళ్ళిన లాభమును పొందగలరు. |
| 4 | ఇజ్జతమా | IOOI | మీరు ధైర్యముగా నుండండి. మీరు భాగ్యవంతులు. మీకు అధికముగా ధనము లభించును. |
| 5 | అంకీశ్ | OIII | మీ కార్యము నెరవేరుటకు సమయము పట్టును. |
| 6 | బయాజ్ | IOII | మీ కోరిక ఇప్పుడు పూర్తికాదు. |
| 7 | అతవేదాఖిల్ | OOOI | మీకు కష్టము చింతా ప్రాప్తి యోగమున్నది. |
| 8 | నుస్రుద్దాఖిల్ | OOII | ఈరోజు మీకు మంచిదికాదు. అందువలన మీరు కోరిన పని జరుగునని ఆశపడవద్దు. |
| 9 | నుస్రుత్ ఖారిజ్ | IIOO | బంధింపబడిన వ్యక్తి బయటికి రాడు. |
| 10 | అతవే ఖారిజ్ | IOOO | రోగి ఆరోగ్య విషయములో అనుమానము కలుగుతున్నది |
| 11 | హుమరా | IIOI | ఆగర్భవతికి ఉత్తమమైన బాలుడు జన్మించును. |
| 12 | ఉకలా | OIIO | ఒక యోగ్యమైన వ్యక్తి ధనము రెండు ప్రాప్తించును. |
| 13 | లహ్యాన్ | IIIO | అతడు నీకార్యములను చెడగొట్టును. |
| 14 | పరహా | OIOO | ఈ స్నేహమును వదిలిపెట్టవద్దు, ఇది నిజమైనది. స్థిరమైనది. |
| 15 | కబ్జుల్ఖారిజ్ | IOIO | మీరు ఈ యాత్రకు వెళ్ళండి. ఏమి కష్టము కలుగదు. |
| 16 | జమాత్ | IIII | ఆ మిత్రుడు విశ్వాసవంతుడుకాదు. విశ్వసించిన కష్టము కలుగును. |

## స్వర వర్ణము ' ఋ ' కు ఉత్తరము

| సంఖ్య | శకల నామము | స్వరూపము | ప్రశ్నకు ఉత్తరము |
|---|---|---|---|
| 1 | తరీఖా | OOOO | మీ మిత్రుడు చాలా మంచివాడు. |
| 2 | కబ్జుల్దా ఖిల్ | OIOI | మీకు జరుగుతున్న నష్టమును దృఢనిశ్చయముతో ప్రయత్నించి ఆపండి. |
| 3 | నకీ | OOIO | ప్రవాసి అకస్మాత్తుగా తిరిగి వచ్చును. |
| 4 | ఇజ్జతమా | IOOI | మీ పరిజనులతో మిత్రులతో మీ స్థానములోనేఉండండి ఇతర స్థలమునకు వెళ్ళవద్దు. మీస్థలములో ఉండండి. |
| 5 | అంకీశ్ | OIII | మీకు ఈ పనిలో కొంచెము కూడా లాభము కలుగదు. |
| 6 | బయాజ్ | IOII | ఈశ్వరుని కృప వలన మీరు ఉన్నతిని పొందెదరు. |
| 7 | అతవేదా ఖిల్ | IOOOI | మీ కార్యము సఫలము కాదు. |
| 8 | నుస్రుద్దా ఖిల్ | OOII | మీ శత్రువు కొన్ని దినములలో శాంతించును. |
| 9 | నుస్రుత్ ఖారిజ్ | IIOO | మీకు చెడు సమయము వచ్చినది. దానినుండి తప్పించుకొనుట కష్టము. |
| 10 | అతవే ఖారిజ్ | IOOO | బంధనము పొందిన వ్యక్తి బ్రతికి బయటికి రాలేడు. |
| 11 | హుమరా | IIOI | ఈశ్వరుని కృప వలన రోగి ఆరోగ్యవంతుడగును. |
| 12 | ఉకలా | OIIO | దుర్భలమైన కన్య గర్భిణికి జన్మించును. |
| 13 | లహ్యాన్ | IIIO | మీకు సజ్జనుడు యువకుడు సుందరమైన మిత్రుడు దొరుకును. |
| 14 | పరహా | OIOO | ఈ వివాహము చేసికొనవద్దు.లేకున్న కష్టము కలుగును. |
| 15 | కబ్జుల్ఖా రిజ్ | IOIO | ఈ మిత్రుని వదిలిపెట్టండి. |
| 16 | జమాత్ | IIII | మీరు యాత్రకు సిద్ధముగా ఉండండి. తొందరగా మీకు పిలుపు వచ్చును. |

స్వర వర్ణము ' ఋా ' కు ఉత్తరము

| సంఖ్య | శకల నామము | స్వరూపము | ప్రశ్నకు ఉత్తరము |
|---|---|---|---|
| 1 | తరీఖా | OOOO | మీరు యాత్రను ప్రారంభించండి. మీ ప్రయాణము సఫలమగును. |
| 2 | కబ్జుల్దా ఖిల్ | IOIO | మీ కపటమిత్రుడు పరోక్షముగా కష్టము కలిగించును. అతనికి దూరముగా ఉండుడు. |
| 3 | నకీ | OOIO | పోయిన మీ ధనము తిరిగిరాదు. |
| 4 | ఇజ్జతమా | IOOI | ప్రవాసి ఆకస్మికకార్యము వలన తొందరగా తిరిగిరాడు. |
| 5 | అంకీశ్ | IIIO | మీస్థానము వదిలి మిగిలిన స్థానములో మీరు ధనార్జన చేయగలరు. |
| 6 | బయాజ్ | IIOI | ఈ ప్రయత్నము వదిలినపుడు శుభము కలుగును. |
| 7 | అతవేదా ఖిల్ | IOOOI | మీ కోరిక నెరవేరదు. ఆశపడవద్దు. |
| 8 | నుస్రుద్దా ఖిల్ | IIOO | మీకోరిక నెరవేరును. |
| 9 | నుస్రుత్ ఖారిజ్ | OOII | శాంతముతో నుండుడు. తొందరలో భాగ్యము కలుగును. |
| 10 | అతవే ఖారిజ్ | OOOI | మీకు ఈ రోజు మంచిగా జరుగును. |
| 11 | హుమరా | IOII | చాలా దినముల నుండి బంధనములో నున్న వ్యక్తికి ముక్తి దొరుకును. |
| 12 | ఉకలా | OIIO | రోగి రోగము దూరమగును. అతనికి శాంతి కలుగును. |
| 13 | లహ్యాన్ | OIII | గర్భవతికి ఆరోగ్యవంతుడైన పుత్రుడు కలుగును. |
| 14 | పరహా | OOIO | వివాహము కొన్ని రోజులలో జరుగును. |
| 15 | కబ్జుల్ఖా రిజ్ | OIOI | మీరు సుఖము కోరుకున్నట్లయితే వివాహము చేసి కొనరాదు. |
| 16 | జమాత్ | IIII | మీ స్నేహము ప్రేమ నిజమైనవి. శాశ్వతముగా నుండును. |

### స్వర వర్ణము ‘ ఇ ’ కు ఉత్తరము

| సంఖ్య | శకల నామము | స్వరూపము | ప్రశ్నకు ఉత్తరము |
|---|---|---|---|
| 1 | తరీఖా | 0000 | ఇప్పుడు ప్రేమ చూపిస్తున్నాడు. తర్వాత శత్రుత్వము కలుగును. |
| 2 | కబ్జుల్దా ఖిల్ | I0I0 | మీ యాత్ర సఫలమగును. |
| 3 | నకీ | 0I00 | మీ మిత్రుడు మీరుకోరిన విధముగా నుండును. |
| 4 | ఇజ్జతమా | I00I | తెలివైన వ్యక్తి సహాయము వలన మీ పోయిన వస్తువు దొరుకును. |
| 5 | అంకీశ్ | III0 | ప్రవాసి సుఖముగా ఇంటికి తిరిగి వచ్చును. |
| 6 | బయాజ్ | II0I | మీరు మీస్థానమును వదిలి బయటికి వెళ్ళి ఏపని చేయలేరు. |
| 7 | అతవేదా ఖిల్ | 1000 | ఈశ్వరునిపై విశ్వాసముంచు, అతడు నీకు సుఖము నిచ్చును. |
| 8 | నుస్రుద్దా ఖిల్ | II00 | మీ మంచితనము కొంత కాలములో చెడుగా మారి పోవును. |
| 9 | నుస్రుత్ ఖారిజ్ | 00II | మీరు కోరినది దొరుకును |
| 10 | అతవే ఖారిజ్ | I000 | మీ దుర్భాగ్యము ఆగిపోవును. |
| 11 | హుమరా | I0II | శత్రువులతో జాగ్రత్తగా నుండుము. లేనియెడల కష్టము కలుగును. |
| 12 | ఉకలా | 0II0 | బంధిత వ్యక్తి గురించి మీ చింత కొన్ని రోజులలో దూరమగును. |
| 13 | లహ్యాన్ | 0III | ఈశ్వరుడు రోగిని తన దగ్గరకు పిలిచి తర్వాత తిరిగి పంపును. |
| 14 | పరహా | 0I00 | ఆమె సోదరి కూతురుని దత్తత తీసుకొనవలెను. |
| 15 | కబ్జుల్ఖా రిజ్ | 0I0I | ఈ వివాహము వలన మీకు అల్పసుఖము కలుగును. |
| 16 | జమాత్ | IIII | ఈ వివాహము వలన మీ కోరిక నెరవేరదు. |

## స్వర వర్ణము ‘ ఇ’ కు ఉత్తరము

| సంఖ్య | శకల నామము | స్వరూపము | ప్రశ్నకు ఉత్తరము |
|---|---|---|---|
| 1 | తరీఖా | OOOO | ఎక్కువ కష్టపడిన తరువాత మీకు సుఖము యశము కలుగును. |
| 2 | కబ్జుల్దాఖిల్ | OIOI | మంచి హృదయమునకు పవిత్ర మైత్రి ప్రేమ కలుగును. |
| 3 | నకీ | OOIO | మీకు సఫలత కలుగును. |
| 4 | ఇజ్జతమా | IOOI | ఈ వ్యక్తి స్నేహముపై విశ్వాసముంచవద్దు. |
| 5 | అంకీశ్ | OIII | దొంగకు దండము దొరుకును. కాని దొంగిలించిన సొత్తు దొరకదు. |
| 6 | బయాజ్ | IOII | ప్రవాసి చాల దినములకు గృహమునకు వచ్చును. |
| 7 | అతవేదాఖిల్ | OOOI | మీకు విదేశములో సఫలత సుఖము కలుగును. |
| 8 | నుస్రుద్దాఖిల్ | OOII | ఇప్పుడు మీకు ఫలితము పొందు యోగము లేదు. |
| 9 | నుస్రుత్ ఖారిజ్ | IIOO | మీరు చేయు కార్యములో సఫలత కలుగును. |
| 10 | అతవే ఖారిజ్ | IOOO | మీరు ఈ ఆలోచన వదిలి పెట్టండి. అన్ని మంచిగా జరుగును. |
| 11 | హుమరా | IIOI | ఈ స్వప్నము ఫలితము నీయదు. |
| 12 | ఉకలా | OIIO | ధైర్యముగా నుండుము. కొన్ని రోజులలో మీకు మంచి జరుగును. |
| 13 | లహ్యాన్ | IIIO | బంధనములో పడిన వ్యక్తి ముక్తిని పొందును. |
| 14 | పరహా | OIOO | రోగికి మృత్యువు కలుగును. |
| 15 | కబ్జుల్ఖారిజ్ | IOIO | ఆమెకు పుత్రుడు కలుగును. |
| 16 | జమాత్ | I I I I | మీ కష్టములో మీకు భాగస్థుడు దొరుకును. |

## స్వర వర్ణము ‘ ఏ ’ కు ఉత్తరము

| సంఖ్య | శకల నామము | స్వరూపము | ప్రశ్నకు ఉత్తరము |
|---|---|---|---|
| 1 | తరీఖా | 0000 | మీ వివాహము సుందరమైన స్త్రీతో జరుగును. |
| 2 | కబ్జుల్దాఖిల్ | 0I0I | ఈ వివాహము జరుగుటకు అనేక విఘ్నములు కష్టములను అనుభవించవలసి వచ్చును. |
| 3 | నకీ | 0I00 | ఈ ప్రేమ తొందరగా పరివర్తన చెందును. ముందు వలె నుండదు. |
| 4 | ఇజ్జతమా | I00I | ఈ యాత్ర సుఖము సౌభాగ్యప్రదము కాదు. |
| 5 | అంకీశ్ | 0III | ఈ వ్యక్తిని విశ్వసించవచ్చును. |
| 6 | బయాజ్ | I0II | మీకు ధననష్టము కలుగును. కాని దొంగ చాలా దు:ఖముననుభవించును. |
| 7 | అతవేదాఖిల్ | I000I | ప్రవాసి తొందరగా ధనము లేకుండ తిరిగి వచ్చును. |
| 8 | నుస్రుద్దాఖిల్ | 00II | మీరు స్వస్థానములోనున్నను సఫలత కలుగును. |
| 9 | నుస్రుత్ ఖారిజ్ | II00 | మీకు దీనిలో స్వల్పముగా లాభము కలుగును. |
| 10 | అతవే ఖారిజ్ | I000 | మీకు దు:ఖము కష్టము కలుగును. |
| 11 | హుమరా | II0I | మీరు కోరినది లభించును. |
| 12 | ఉకలా | 0II0 | మీకు ధనము కలుగును. |
| 13 | లహ్యాన్ | III0 | శత్రువులతో విరోధించినను మీకు ఫలితము కలుగును. |
| 14 | పరహా | 0I00 | బంధిత వ్యక్తి చాలా కాలము వరకు బంధనములో నుండవలసి వచ్చును. |
| 15 | కబ్జుల్ఖారిజ్ | I0I0 | రోగికి ఆరోగ్యము కలుగును. |
| 16 | జమాత్ | IIII | ఆమెకు కన్య పుట్టును. |

## స్వర వర్ణము ‘ ఐ ’ కు ఉత్తరము

| సంఖ్య | శకల నామము | స్వరూపము | ప్రశ్నకు ఉత్తరము |
|---|---|---|---|
| 1 | తరీఖా | OOOO | అతనికి పుత్రుడు కలుగును. అతని వలన గౌరవము సన్మానము కలుగును. |
| 2 | కబ్జుల్దాఖిల్ | OIOI | అతడు ధనము మానాభిమానములు కలిగి యుండును. |
| 3 | నకీ | OOIO | ఈ వివాహము సఫలమగును. |
| 4 | ఇజ్జతమా | IOOI | పురుషుడు / స్త్రీ ఈ సమయములో మిమ్మల్ని కోరుచున్నారు. |
| 5 | అంకీశ్ | OIII | ఈ యాత్ర మీకు శుభప్రదమగును. |
| 6 | బయాజ్ | IOII | ఆ వ్యక్తిపై అధిక విశ్వాసముంచరాదు. |
| 7 | అతవేదాఖిల్ | OOOI | మీరు కోరినది ముందు ముందు లభించును. |
| 8 | నుస్రుద్దాఖిల్ | OOII | ప్రవాసి స్వభావము చూచిన తిరిగి గృహమునకు వచ్చుట అనుమానము . |
| 9 | నుస్రుత్ ఖారిజ్ | IIOO | మీకు దేశములో కోరిన కోరిక నెరవేరును. |
| 10 | అతవే ఖారిజ్ | IOOO | మీరు లాభమునకు ఆశపడుట వ్యర్థము. |
| 11 | హుమరా | IIOI | మీ ఆశకు వ్యతిరేకముగా మీరు కోరని విధముగా ఫలము కలుగును. |
| 12 | ఉకలా | OIIO | మీ కోరికలు తొందరగా నెరవేరును. |
| 13 | లహ్యాన్ | IIIO | మిమ్మల్ని వివాహమునకు ఆహ్వానించెదరు. |
| 14 | పరహా | OIOO | మీరోజులు మంచిగా గడుచును,. సమయము చెడుగా నున్నదని మీరు భావించనవసరము లేదు. |
| 15 | కబ్జుల్ఖారిజ్ | IOIO | సమర్థుడైన వ్యక్తి వలన బంధన వ్యక్తి ముక్తుడగును. |
| 16 | జమాత్ | IIII | రోగికి ఆరోగ్యము కలుగదు. |

## స్వర వర్ణము ' ఓ ' కు ఉత్తరము

| సంఖ్య | శకల నామము | స్వరూపము | ప్రశ్నకు ఉత్తరము |
|---|---|---|---|
| 1 | తరీఖా | OOOO | రోగికి రోగము తగ్గును కాని స్వల్పకాలము జీవించును. |
| 2 | కబ్జుల్దా ఖిల్ | IOIO | కన్యా సంతతి కలుగును. |
| 3 | నకీ | OIOO | మీకు గౌరవము కలుగును. |
| 4 | ఇజ్జతమా | IOOI | ఈ వివాహము వలన మీ కోరిక తీరదు. |
| 5 | అంకీశ్ | IIIO | సమయము కొరకు ఎదురుచూడండి. మీకు అధిక ప్రేమ దొరుకును. |
| 6 | బయాజ్ | IIOI | మీ స్థానము నుండి వేరే చోటికి వెళ్ళి మీ కష్టమును తీర్చుకొనుడు. |
| 7 | అతవేదా ఖిల్ | IOOO | ఈ వ్యక్తి సత్యము పలుకువాడు. స్నేహశీలి. |
| 8 | నుస్రుద్దా ఖిల్ | IIOO | పోయిన వస్తువు మీకు దొరుకదు. |
| 9 | నుస్రుత్ ఖారిజ్ | OOII | ప్రవాసి తిరిగి వచ్చును. ఆలస్యముగా వచ్చును. |
| 10 | అతవే ఖారిజ్ | OOOI | ఇంటికి బయట ఉంచి ఇతరస్త్రీ నీడనుండి రక్షించు, లేనియెడల భయంకరమైన హాని కలుగును. |
| 11 | హుమరా | OIII | మీరు కోరిన వస్తువు మీకు వెంటనే దొరుకును. |
| 12 | ఉకలా | OIIO | మీకు తప్పక ఫలితము కలుగును. |
| 13 | లహ్యాన్ | IIIO | మీకు దొరికిన దానితో సంతృప్తి పడండి. అధికముగా కోరవద్దు. |
| 14 | పరహా | OIOO | మీ కష్టము తీరును. ఆనందము కలుగును. |
| 15 | కబ్జుల్ఖా రిజ్ | IOIO | మీకు భాగ్యము కలుగును. ధైర్యముగా ఉండండి. |
| 16 | జమాత్ | IIII | బంధిత వ్యక్తి చచ్చి బంధనము నుండి ముక్తుడగును. |

## స్వర వర్ణము ‘ ఔ ’ కు ఉత్తరము

| సంఖ్య | శకల నామము | స్వరూపము | ప్రశ్నకు ఉత్తరము |
|---|---|---|---|
| 1 | తరీఖా | OOOO | బంధిత వ్యక్తి క్షేమముగా బయటకు వచ్చును. |
| 2 | కబ్జుల్దా ఖిల్ | IOIO | రోగము తగ్గటం అనుమానము. |
| 3 | నకీ | OIOO | అతనికి దీర్ఘాయువు కలిగిన పుత్రుడు కలుగును. |
| 4 | ఇజ్జతమా | IOOI | మీకు సుఖప్రదమైన భార్య దొరుకును. |
| 5 | అంకీశ్ | IIIO | మీరు వివాహము వెంటనే చేసుకొండి. అది మీకు సుఖమును కలిగించును. |
| 6 | బయాజ్ | IIOI | ఈ సమాజములో మీతో ఎవరు ప్రేమను కలిగి ఉండరు. |
| 7 | అతవేదా ఖిల్ | IOOO | విశ్వాసముంచుడు. మీ యాత్ర సఫలమగును. |
| 8 | నుస్రుద్దా ఖిల్ | IIOO | ఇతడు మిత్రుడు కాడు. దాగిన శత్రువు. |
| 9 | నుస్రుత్ ఖారిజ్ | OOII | పోయిన ధనము వెంటనే దొరుకును. |
| 10 | అతవే ఖారిజ్ | OOOI | ప్రవాసి తిరిగిరాడు. |
| 11 | హుమరా | IOII | దూరముగానున్న స్త్రీ మీ ఆర్థిక స్థితి సరియగుటకు సహాయము చేయును. |
| 12 | ఉకలా | OIIO | మీకు జయము కలుగునను విశ్వాసమునకు హాని కలుగును. |
| 13 | లహ్యాన్ | OIII | మీ కష్టములు దూరమై సుఖము కలుగును. |
| 14 | పరహా | OOIO | మీరు వ్యర్థముగా ఆశపడుచున్నారు. లక్ష్మి మీకు దూరముగా వెళ్ళును. |
| 15 | కబ్జుల్ఖా రిజ్ | OIOI | మీకు తొందరలో సంతోషకరమైన సమాచారము దొరుకును. |
| 16 | జమాత్ | IIII | మీపై తొందరలో కష్టముల మేఘములు కమ్ముకొనును. |

## స్వర వర్ణము ‘ అం ’ కు ఉత్తరము

| సంఖ్య | శకల నామము | స్వరూపము | ప్రశ్నకు ఉత్తరము |
|---|---|---|---|
| 1 | తరీఖా | 0000 | ఈ రోజు మీకు సంపూర్ణమైన ఆనందము దొరుకును. |
| 2 | కబ్జుల్దాఖిల్ | 0I0I | బంధక వ్యక్తి శత్రువుల సంకెళ్లనుండి బయటికివచ్చును. |
| 3 | నకీ | 00I0 | రోగము తొందరగా పోవును. దీర్ఘాయువు కలుగును. |
| 4 | ఇజ్జతమా | I00I | ఆ గర్భిణికి ఇద్దరు పుత్రికలు కలిగెదరు. |
| 5 | అంకీశ్ | 0III | మీకు ధనవంతుడైన యువకుడు భర్తగా దొరుకును. |
| 6 | బయాజ్ | I0II | ఈ వివాహమునకు తొందరపడండి. మీకు శుభము కలుగును. |
| 7 | అతవేదాఖిల్ | 000I | ఈ వ్యక్తి మీకు నిజమైన ప్రేమికుడు. |
| 8 | నుస్రుద్దాఖిల్ | 00II | మీకు ఇంటిలో ఫలితము కలుగదు. |
| 9 | నుస్రుత్ ఖారిజ్ | II00 | మీ మిత్రుడు స్వర్గము కన్న విలువైనవాడు. |
| 10 | అతవే ఖారిజ్ | I000 | పోయిన ధనము దొరుకును. |
| 11 | హుమరా | II0I | ప్రవాసి అనారోగ్య కారణమున తిరిగి రాలేక పోతున్నాడు. |
| 12 | ఉకలా | 0II0 | మీ పనిపై విశ్వాసముంచి ఇంటిలోనే ఉండండి. |
| 13 | లహ్యాన్ | III0 | భవిష్యత్తులో మీకు ఫలితము కలుగును. |
| 14 | పరహా | 00I0 | మీరు అనుకూల సమయమని అధిక విశ్వాసముంచవద్దు చెడు కాలము తొందరగా వస్తున్నది. |
| 15 | కబ్జుల్ఖారిజ్ | I0I0 | మీ కోరిక తీరును. |
| 16 | జమాత్ | IIII | ఈ వేళ మీకు ఆకస్మికముగా కష్టము కలుగవచ్చును. జాగ్రత్తగా ఉండండి. |

## స్వర వర్ణము ‘ అ: ’ కు ఉత్తరము

| సంఖ్య | శకల నామము | స్వరూపము | ప్రశ్నకు ఉత్తరము |
|---|---|---|---|
| 1 | తరీఖా | OOOO | వ్యక్తి బంధనమునుండి ముక్తిని పొందును. పరిజనులు సంతోషపడును. |
| 2 | కబ్జుల్దాఖిల్ | OIOI | ఈ రోజు మంచిది కాదు. |
| 3 | నకీ | OOIO | మీరు కష్టపడుతున్నప్పటికి దానివలన మీకు గౌరవము కలుగును. |
| 4 | ఇజ్జతమా | IOOI | రోగి ఆరోగ్య విషయముతో అనుమానము. |
| 5 | అంకీశ్ | OIII | అతనికి పుత్రుడు కలుగును. కాని ఉద్దండుడగును. |
| 6 | బయాజ్ | IOII | మీకు ధనవంతుడైన భర్త దొరుకును. కాని అతని స్వభావము మంచిగా ఉండదు. |
| 7 | అతవేదాఖిల్ | OOOI | ఈ వ్యక్తిని భర్తగా చేసుకొని మీరు దు:ఖపు గోతిలో పడవద్దు. |
| 8 | నుస్రుద్దాఖిల్ | OOII | ఈ వ్యక్తి గోప్యముగా మిమ్మల్ని ప్రేమించుచున్నాడు. |
| 9 | నుస్రుత్ ఖారిజ్ | IIOO | మీకు మీస్థానములో ఫలితము కలుగును. |
| 10 | అతవే ఖారిజ్ | IOOO | అతడు మోసము చేయువాడు. అతనిపై విశ్వాస ముంచరాదు. |
| 11 | హుమరా | IIOI | ఆశ్చర్యము కలుగునట్లుగా మీకు సంపద కలుగును. |
| 12 | ఉకలా | OIIO | ప్రవాసి ఇంటికి వచ్చును. |
| 13 | లహ్యాన్ | IIIO | ఇంటికి దూరముగా మీరు సుఖముగా నుందురు. |
| 14 | పరహా | OIOO | పురుషార్థములో మీరు తప్పక ఫలితమును పొందెదరు. |
| 15 | కబ్జుల్ఖారిజ్ | IOIO | మీరు సంపత్తితో సుఖముగా జీవింతురు. |
| 16 | జమాత్ | IIII | మీరు దొరికిన దానిలో తృప్తిని పొందండి. |

ఈ పదహారు ప్రశ్నలలో ఒక్కొక్క ప్రశ్న ఒక్కొక్క విషయమునకు సంబంధించినది. రమలశాస్త్రము ద్వారా పై ప్రశ్నలకు సరళమైన విధముగా సమాధానము లభించును. సాధారణ వ్యక్తి నుండి జ్యోతిష్కుని వరకు ఎవరైనను దీనినుపయోగించి ఫలితమును తెలిసికొనవచ్చును. ప్రశ్నకు ఉత్తరమును తెలిసికొని వ్యక్తి తన చిత్తమును స్థిరముగా నుంచుకొని ఇష్టదైవమును స్మరించి ప్రాణాయామ పూర్వకముగా శ్వాసను బంధించి నాలుగు పంక్తులలో సున్నలను లిఖించవలెను. వాటిననుసరించి ప్రస్తారము నిర్మించి ఈ ప్రశ్నోత్తర సహాయముతో సమాధానములను గ్రహించవలెను.

